
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


నంద్యాల ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

4లో

# జగన్‌కు తల్లి ఝలక్!

## షర్మిలకే ఓటు వేయమని విజయమ్మ పిలుపు

- అవినాష్‌ను ఓడించమని చెప్పిన జగన్ తల్లి
- జగన్‌ను గెలిపించాలని కోరని వైచిత్రి
- జగన్‌ను సీఎంను చేయమని కోరని తల్లి
- కూతురుకే ఓటేసిన తల్లి
- ఇది కోడలు భారతీరెడ్డికి వ్యతిరేకమంటూ సోషల్ మీడియాలో ట్రోలింగ్
- కన్న తల్లే జగన్ సీఎం కావాలని కోరుకోవడం లేదంటూ కామెంట్లు
- వైఎస్ కుటుంబమంతా షర్మిల వైపే
- జగన్-భారతీ మాత్రమే ఒకవైపు
- జగన్-అవినాష్‌కు ప్రచారం చేస్తున్న భారతీరెడ్డి
- ఎట్టకేలకూ తేలిన 'పులివెందుల పంచాయతీ'



( మార్తి సుబ్రహ్మణ్యం)

'పులివెందుల పంచాయతీ'ని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భార్య విజయమ్మ తన తీర్పుతో తేల్చేశారు. తాను బిడ్డవైపే ఉన్నానని చెప్పి, వైఎస్ కుటుంబ కథకు ఫినిషింగ్ టచ్ ఇచ్చేశారు. ఇన్నాళ్లూ అటు కొడుకు జగన్, ఇటు కూతురు షర్మిలారెడ్డి మధ్య ఊగిసలాడిన ఆ తల్లి కడకు కూతురువైపే మొగ్గుచూపి, కొడుకు జగన్‌కు ఝలక్ ఇవ్వడం వైసీపీకి షాక్ ఇచ్చింది. అటు రాహుల్ కూడా వైఎస్ మావాడేనని చెప్పి మరో ఝలక్ ఇచ్చారు. ఇలా ఒకే రోజు రెండు దెబ్బలు. ఇదీ పులివెందుల పంచాయితీలో కొత్త ట్విస్టు.

పోలింగుకు రెండురోజుల ముందు జగన్ నాయకత్వంలోని వైసీపీకి వజ్రాఘాతం-శరాఘాతం జమిలిగా తగిలాయి. కడప కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేస్తున్న తన బిడ్డ షర్మిలారెడ్డిని గెలిపించి, వైఎస్ ఆశయాలను బతికించాలంటూ వైసీపీ అధినేత-సీఎం జగన్ తల్లి విజయమ్మ ఇచ్చిన సందేశం, వైసీపీని నైతికం-రాజకీయంగా దెబ్బతీసింది. ఆ మేరకు ఆమె అమెరికా నుంచి పంపిన ఒక వీడియో సందేశం రాష్ట్రంలో చర్చనీయాంశమయింది.

ఇదే రోజు అనుకోకుండా కడప ఎన్నికల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ కూడా 'వైఎస్ మావాడే. వైఎస్ వ్యతిరేకించే బీజేపీకి జగన్ కేసుల భయంతో మద్దతునిసున్నార'ంటూ విమర్శించడం రాజకీయంగా మరో శరాఘాతం. ఇలా ఒకే రోజు రెండు ఎదురుదెబ్బలు తగలడం వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేసింది.

"నా పేరు విజయలక్ష్మి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని అభిమానించే వారికి, ప్రేమించే వారికి నా హృదయపూర్వక నమస్కారాలు. వైఎస్సార్ బిడ్డ షర్మిలమ్మ ఎంపీగా పోటీ చేస్తోంది. వైఎస్సార్‌బిడ్డ షర్మిలమ్మను గెలిపించి, పార్లమెంటుకు పంపాలని మిమ్మల్ని ప్రార్థిస్తున్నా"నంటూ ఒక వీడియో విడుదల చేశారు. విజయమ్మ ప్రస్తుతం అమెరికాలోని షర్మిల కొడుకు దగ్గర ఉంటున్నారు.

సరిగ్గా పోలింగ్‌కు రెండురోజుల ముందు విజయమ్మ విడుదల చేసిన ఈ వీడియో, కడపలో కొడుకు-కోడలు మద్దతునిస్తున్న వైసీపీ ఎంపీ అభ్యర్థి మిగతా.. 2లో



# హలో ఏపీ.. బైబై వైసీపీ

### పోటెత్తనున్న యువత ఓటు

### చలో ఆంధ్రా - ఖాళీ అవుతున్న హైదరాబాద్

### స్వగ్రామాలకు ప్రయాణం

హైదరాబాద్, మహానాడు:

ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికల కోసం తెలంగాణలో ఉద్యోగ వ్యాపార రీత్యా ఉంటున్న వారు దాదాపుగా పూర్తిస్థాయిలో తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు స్వరాష్ట్రానికి వస్తున్నారు. ఈరోజు మధ్యాహ్నం ఒక మిత్రుడు తో ఫోనులో మాట్లాడగా, రెగ్యులర్ గా తిరిగే రైళ్లు కాకుండా 68 ప్రత్యేక రైళ్లు రైల్వే శాఖ ఏర్పాటు చేసిందని, ఇంకొక గంటలో ఇంకొక రెండు ప్రత్యేక రైళ్లు కూడా ప్రకటించబోతున్నారని చెప్పారు.

అలాగే రోజు తిరిగే బస్సులు కాకుండా ఇప్పటికే తెలంగాణ ఆర్టీసీ సర్వీసులు గానీ ఆంధ్ర ప్రదేశ్ ఆర్టీసీ సర్వీసులు గానీ 1600 బస్సులు టికెట్లు బుక్ అయినట్లుగా చెప్పటం జరిగింది. అలాగే కర్ణాటక నుంచి సుమారు 600 బస్సులు ఇప్పటికే టికెట్స్ బుక్ అయినట్లు తెలిసింది.

బస్సులలో, రైళ్లలో వచ్చే వారి కంటే కార్లలో వచ్చేవారు దీనికంటే మూడు నాలుగు రెట్లు అదనంగా ఉండొచ్చని అన్నారు. రాష్ట్రానికి వచ్చే సరిహద్దుల్లో ఉన్న టోల్ గేట్ల దగ్గర పది నుంచి 12 కిలోమీటర్ల దూరం వాహనాలు నిలిచిపోయినట్లుగా కూడా సదరు మిత్రుడు చెప్పటం గమనార్హం.



ప్రతి ఒక్కరూ తమ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, భవిష్యత్ తరాలకు రాష్ట్ర అభివృద్ధిని చూపించాలని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ఎంతో బాధ్యతతో ఈ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకొనుటకు రావడం చాలా గొప్ప విషయం, ఆనందదాయకం. నిన్న ఈరోజుటి కంటే రేపు ఇంకా ఎక్కువ మంది రావచ్చని అంచనా.

# ప్రజల్లోనే బాబు...
# ప్రజలతోనే బాబు

- ఎన్నికల ప్రచారంలో రికార్డు స్థాయిలో సభలు, పర్యటనలు
- ఒక్క ప్రజాగళం పేరుతోనే 89 నియోజకవర్గాల్లో సభలు, రోడ్‌షోలు
- అంతకుముందు రా కదిలి రా పేరుతో 25 పార్లమెంటు స్థానాల్లో సభలు
- నాలుగు నెలల్లో 114 అసెంబ్లీ స్థానాల్లో కొనసాగిన ప్రభంజనం
- బాదుడే బాదుడు, రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాలతో చైతన్యం
- ఐదేళ్ల ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం
- వేల కిలోమీటర్ల ప్రయాణం..అలసట ఎరుగని దార్శనికుడు



అమరావతి, మహానాడు

సుదీర్ఘ రాజకీయ అనుభవం..14 ఏళ్లు ముఖ్యమంత్రి...నవ్యాంధ్ర రథసారథి...అలసట ఎరుగన దార్శనికుడు..భవిష్యత్‌కు భరోసా ఇచ్చే నాయకుడు...విజన్‌తో యువతకు మార్గదర్శకుడిగా మిగతా.. 3లో

## అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు ఖాళీ

### చలో ఆంధ్రా - జగన్‌పై హైదరాబాద్‌లోనూ కనిపించిన వ్యతిరేకత



హైదరాబాద్, మహానాడు:

హైదరాబాద్‌లోని అమీర్‌పేట తెలుసుకదా? వివిధ ఉద్యోగాలు, ట్రైనింగ్ సెంటర్లకు కేంద్రమైన అమీర్‌పేట కోచింగ్ సెంటర్, యువకులు లేక బోసిపోయింది. కారణం ఆంధ్రాలో ఎన్నికలే. టీడీపీ నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన, మిగతా.. 2లో



సొంతూళ్లకు వెళ్దాం 4లో



## అవినీతిపై రెఫరెండమా..
# గ్యారంటీలపై రెఫరెండమా?

- తెలంగాణకు పట్టిన క్యాన్సర్ గడ్డ కాంగ్రెస్
- కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్న రేవంత్, కేసీఆర్ ఒకటే
- బీజేపీకి ఆదరణ చూడలేక అబద్ధాలు చెబుతున్నారు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మహానాడు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రోజురోజుకూ బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూడలేక తమపై విషప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పొంతన లేని మాటలతో కోడి గుడ్డు మీద ఈకలు పీకుతున్న రేవంత్, కేసీఆర్‌లు తెలంగాణ ప్రజలను గొర్రెలు అనుకుంటున్నారు. మీరు ఏది చెప్పినా నమ్మేస్తారని ఊహల్లో ఉన్నారు. కేసీఆర్ కంటే రేవంత్ అత్యంత ప్రమాదకారి. అధికారం కోసం ఎంతకైనా తెగించి అబద్ధాలు అవలీలగా చెబుతాడు. ఇద్దరూ అబద్ధాలలో ఆరిదేరారని మండిపడ్డారు.

### కాంగ్రెస్ పాలనలో ఐదేళ్ల భవిష్యత్‌పై ఆందోళన...

పచ్చ కామెర్లు ఉన్నోడికి అంతా పచ్చగానే కనిపిస్తుంది. పేద ప్రజలకు ఇచ్చే ఉచిత బియ్యం, బస్తీ దవాఖానాలు, రైతులకు వేసే డబ్బులు, గ్రామాల్లో వేసే రోడ్లు , మిగతా.. 7లో

## రాయలసీమ ద్రోహి జగన్



3లో

## సుజనా చౌదరి అనే నేను మాట ఇస్తున్నా..



3లో

## జగన్మోహన్ రెడ్డి ఒక జీవచ్ఛవం



9లో

## ప్రధాని రేసులో ఉంటా..



5లో

# మోదీ అంటే జగన్‌కు కేసుల భయం

- షర్మిలను గెలిపిస్తామని మాటివ్వండి
- రాజశేఖర్ రెడ్డి సిద్ధాంతం ఎప్పుడూ భాజపాకు వ్యతిరేకమే
- జగన్ మాత్రం భాజపాను పల్లెత్తు మాట కూడా అనట్లేదు
- మోదీ కొందరినే కోటీశ్వరులను చేశారు
- భారత్ జోడో యాత్రకు వైఎస్ఆర్ పాదయాత్రే స్ఫూర్తి
- సీఎం పదవి చేపట్టగానే జగన్ మారిపోయారు
- కడప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ



కడప:

తన తండ్రికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు లాంటివారని రాహుల్ గాంధీ అన్నారు .వాళ్ళు ఇద్దరు అన్న తమ్ముడు లాగా ఉండేవారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కడపలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఛార్జిషీట్లో వైఎస్ఆర్ పేరును కాంగ్రెస్ పార్టీ చేర్చలేదని స్పష్టం చేశారు. ఎవరో వారి స్వలాభం కోసం చేసిన పని ఇది అని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ విలువలు, సిద్ధాంతాలు పార్లమెంటులో వినపడాలంటే, తన సోదరి వైఎస్ షర్మిలను గెలిపించాలని కోరారు. ఆమెను గెలిపిస్తామని ప్రజలు తనకు మాటివ్వాలన్నారు. అంతకుముందు ఇడుపులపాయలో వైఎస్ఆర్ సమాధి వద్ద రాహుల్ నివాళులర్పించారు.

"రాజశేఖర్ రెడ్డి ఏపీకే కాదు.. దేశం మొత్తానికే దారి చూపించారు. భారత్ జోడో యాత్రకు వైఎస్ఆర్ పాదయాత్రే స్ఫూర్తి. పాదయాత్రల ద్వారానే ప్రజల సమస్యలు తెలుస్తాయని భారత మొత్తం చేపట్టాలని వైఎస్ఆరే నాకు చెప్పారు. తండ్రిలా ఆయన మార్గదర్శనం మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 12, మే 2024

## అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు ఖాళీ

(మొదటిపేజీ తరువాయి..)

కొత్త పరిశ్రమల స్థాపన వంటి హామీలివ్వడంతో.. హైదరాబాద్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటున్న యువకులంతా, ఏపీలోని తమ సొంత ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఫలితంగా అమీర్‌పేటలో నిత్యం కిటకిటలాడే కోచింగ్ సెంటర్లు వెలవెలపోయాయి.

ఉద్యోగుల కంటే కసిగా ఈ నిరుద్యోగులు వెళుతున్నారు. 20 లక్షల జాబ్స్ లేదంటే నెల నెలా 3000 రూపాయల నిరుద్యోగ భృతి అని చెప్పిన చంద్రబాబు మీద నమ్మకం కావచ్చు. ఎందుకంటే ఇంట్లో అమ్మానాన్నలను అస్తమానం, నెల నెలా డబ్బులు అడగాలంటే.. చాలా చాలా బాధాకరం కదా. ఉద్యోగాలు ఇవ్వలేను. పెద్ద కంపెనీలు వస్తే ఉద్యోగాలు వస్తాయా అని చేతులెత్తేసిన జగన్ పాలనపై, ఇంత కసి పొరుగు రాష్ట్రాల రోడ్డు కూడా చెబుతోంది.

## జగన్‌కు తల్లి ఝలక్!

(మొదటిపేజీ తరువాయి..)

అవినాష్‌రెడ్డి విజయావకాశాలను, దారుణంగా దెబ్బతీసినట్టయింది. కొద్దిరోజుల క్రితమే దివంగత వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ కూడా.. షర్మిలకే ఓటు వేసి, న్యాయాన్ని గెలిపించాలని ఎన్నికల సభలో కోరారు. జగన్ బావ బ్రదర్ అనిల్ కూడా విశాఖ జిల్లాలో జగన్‌కు వ్యతిరేకంగా క్రైస్తవ మత పెద్దలతో సమావేశాలు నిర్వహించారు.

దీనితో వైఎస్ కుటుంబంలో జగన్-భారతీరెడ్డి ఒకవైపు, విజయమ్మ-షర్మిల-అనిల్- సౌభాగ్యమ్మ-డాక్టర్ సునీత మరోవైపు నిలిచినట్లు స్పష్టమయింది. కాగా పులివెందులలో తన భర్త జగన్, ఎంపి అభ్యర్థి మేనబావ అవినాష్‌రెడ్డి విజయం కోసం భారతీరెడ్డి ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో జగన్ తల్లి విజయమ్మ.. తన కూతురు షర్మిలను ఎంపీగా గెలిపించాలని ప్రత్యక్షంగా, అవినాష్‌రెడ్డిని ఓడించాలని పరోక్షంగా ఇచ్చిన పిలుపుతో జగన్ ఒంటరివాడయినట్టయింది. ఎంపీగా పోటీ చేస్తున్న తన బిడ్డ షర్మిలకు ఓటేయమని చెప్పిన విజయమ్మ.. పులివెందుల అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్న కొడుకు జగన్‌కు మాత్రం, ఓటేయాలని చెప్పకపోవడం చర్చనీయాంశమయింది.

ఇటీవల తన కొడుకును మీ చేతుల్లో పెడుతున్నానని చెప్పిన విజయమ్మ, ఇంటి పోరు పడలేక అమెరికా వెళ్లిపోయారు. కానీ ఇప్పుడు మాత్రం కొడుకును గెలిపించాలని కనీసం మొహమాటానికి కూడా కోరకపోవడం చూస్తే, జగన్ సీఎం కావడం సొంత తల్లికే ఇష్టం లేదన్న సంకేతాలు వెళ్లడం ఆయనను నైతికంగా ఇబ్బందికర పరిణామమే.

విజయమ్మ తాజా వీడియోపై సోషల్‌మీడియాలో కూటమి సైనికులు చెలరేగిపోయి, జగన్-వైసీపీని యమా ట్రోలింగ్ చేస్తున్నారు. “ఊళ్లోవాళ్లందరినీ నా అక్క చెల్లెమ్మలు అని చెప్పుకునే జగన్ వెంట, ఇప్పుడు సొంత అక్క చెల్లెళ్లే కాదు. తల్లి కూడా లేదు. తల్లీ, చెల్లెమ్మలే నమ్మని జగన్‌ను ఇక బయట మహిళలు ఎలా నమ్ముతార’ని ప్రశ్నల వర్షం సంధిస్తున్నారు.

‘విజయమ్మ సందేశం తన కోడలు భారతీరెడ్డికి వ్యతిరేకంగా ఉంది. కోడలు మద్దతిస్తున్న అవినాష్‌రెడ్డిని ఓడించి, కూతురు షర్మిలనే గెలిపించాలని విజయమ్మ స్పష్టంగా చె ప్పిన తర్వాత, ఇక వైఎస్సార్ అభిమానులు అవినాష్‌కు ఎందుకు ఓటేస్తారు’ అని ప్రశ్నిస్తున్నారు.

‘తల్లి కనీసం కొడుకును గెలిపించమని కూడా కోరలేదంటే, జగన్‌ను తల్లి కూడా నమ్మడం లేదని కనిపిస్తూనే ఉంది. అంటే కొడుకు సీఎం కావడం చివరకు తల్లి విజయమ్మకూ ఇష్టం లేదన్నమాట. కన్నతల్లే జగన్‌కు ఓటేయమని చెప్పలేద ంటే ఇక అవ్వాతాతలు, అమ్మలు వైసీపీకి ఓటెలా వేస్తారు? లేటయినా విజయమ్మ లేటుస్టుగా జగన్‌కు ఓటేయద్దని ప్రజలకు చెప్పారు” అని సోషల్‌మీడియా సైనికులు ఫలితాలకు ముందే తీర్పులిచ్చేస్తున్నారు.

ఏదేమైనా తాజా పరిణామాలు, వైసీపీ పరాజయానికి మరో ప్రధాన కారణం కాబోతోంది. జగన్ తన సొంత జిల్లాలో.. తనను సవాల్ చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడిన షర్మిల ఎంపీగా గెలిస్తే, అది ఆయనకు అప్రతిష్ఠనే.

పైగా పులివెందులలో తనకు ఓటు వేయమని, కనీసం మాటమాత్రమైనా చెప్పని విజయమ్మ తీరుతో.. వైఎస్‌ను అభిమానించే పులివెందుల ఓటర్లు, కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే ప్రమాదం కనిపిస్తోంది. ఇవన్నీ నేతగా జగన్‌కు.. పార్టీగా వైసీపీకి నైతికంగా-రాజకీయంగా ఎదురు దెబ్బేనన్నది రాజకీయ పరిశీలకుల విశ్లేషణ.

## మోదీ అంటే జగన్‌కు కేసుల భయం

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. ఢిల్లీలో ఏపీ ఆలోచనలను ప్రతిధ్వనించేవారు. వైఎస్ఆర్ సిద్ధాంతమే కాంగ్రెస్ సిద్ధాంతం. రాజశేఖర్ రెడ్డి



సిద్ధాంతం ఎప్పుడూ భాజపాకు వ్యతిరేకమే.

జగన్ మాత్రం భాజపాను పల్లెత్తు మాట కూడా అనట్లేదు. అందుకు కారణం.. ఆయనపై ఉన్న అవినీతి కేసులే. విభజన సమయంలో రాష్ట్రానికి కేంద్రం ఎన్నో హామీలిచ్చింది. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీల్ ప్లాంట్.. ఇలా ఎన్నో హామీలు నెరవేరలేదు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఉంటే ఇవన్నీ పూర్తయ్యేవి. మేం అధికారంలోకి వస్తే ఇవన్నీ నెరవేరుస్తాం. పదేళ్ల పాటు ప్రత్యేకహోదా ఇస్తాం.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విప్లవాత్మక మార్పులు తెస్తాం. రెండు లక్షల రుణమాఫీ, కేజీ టు పీజీ ఉచిత విద్య, యువతకు రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. పేదలకు రూ.5 లక్షలతో ఇల్లు కట్టిస్తాం. మహిళల ఖాతాల్లో ప్రతి నెలా రూ.8,500 జమ చేస్తాం. మోదీ కొందరినే కోటీశ్వరులను చేశారు. మేం లక్షలమందిని చేస్తాం. కొందరు మమ్మల్ని పేదలను సోమరిపోతులను చేస్తున్నామంటున్నారు. మోదీ కొదరికి రూ.లక్షల కోట్ల మేలు చేస్తే దాన్ని అభివృద్ధి అంటున్నారు. మేం చేయాలనుకున్నది చేసి చూపిస్తాం. రైతు రుణమాఫీ చేసి తీరుతాం. భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తే ప్రజలు భాజపాకు ఎలా బుద్ధిచెబుతారో చూడండి” అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. వైకాపా పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. “గత ఎన్నికలకు ముందు మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చిన వైకాపా.. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేస్తోందన్నారు. వాళ్లు ఏ బ్రాండ్ మద్యం అమ్మితే అదే కొనాలి.. తాగాలి. అన్నీ మాఫియాలే.. ల్యాండ్, శాండ్, లిక్కర్. సొంత చిన్నాన్నను చంపిన వారిని జగన్ వెంటబెట్టుకుని తిరుగుతున్నారు. ఐదేళ్లుగా నిందితుడిని కాపాడటమే కాదు.. మళ్లీ ఎంపీ టికెట్ ఇచ్చారు. ఇలాంటి అన్యాయాలు ఎదుర్కొనేందుకే నేను ఎంపీగా పోటీచేస్తున్నా. సీఎం పదవి చేపట్టగానే జగన్ మొత్తం మారిపోయారు. వివేకా హత్యపై సీబీఐ విచారణ కోరి.. ఆ తర్వాత అవసరం లేదన్నారు.



ఇడుపులపాయల దివంగత మహానేత వైయస్ సమాధి వద్ద నివాళులు అర్పించిన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేవీపీ రామచంద్రారావు



హైదరాబాద్ చేరుకున్న ప్రియాంక గాంధీకి బేగంపేట విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ది | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ది |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

## పేదరికం లేని మంగళగిరి నా కల

### మంగళగిరి ప్రజలకు నారా లోకేష్ బహిరంగలేఖ

**నా మంగళగిరి కుటుంబసభ్యులకు నమస్కారాలతో...**

శతాబ్దాల చరిత్ర కలిగిన మంగళగిరి రాజకీయ చైతన్యానికి పుట్టినిల్లు. కృష్ణమ్మ పరవళ్లు, ప్రకృతిసోయగాల నడుమ నిత్యనూతనంగా విరాజిల్లే సుందరమైన ప్రాంతం మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం. ఈ నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో నేను పోటీచేసినపుడు ఎన్నికలకు కేవలం 23రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఇక్కడ పరిస్థితులను అర్థం చేసుకునే లోపే ఎన్నికల సంగ్రామం ముగిసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిచెందాను. ఓడిపోయిన రోజు బాధపడినా మరుసటి రోజు నుంచే మంగళగిరి ప్రజలతో మమేకమయ్యాను.

మరీ ముఖ్యంగా ఇక్కడి ప్రజల ప్రేమ, అభిమానం నన్ను కట్టిపడేశాయి. మంగళగిరి ప్రజల హృదయాలను గెలవాలని నిర్ణయించుకున్నాను. ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాను. యువగళం పాదయాత్ర ప్రారంభించకముందే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్ర చేసాను, ప్రతి గడప తొక్కాను, నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకున్నాను. యువగళం పాదయాత్ర సందర్భంగా దాదాపు ఏడాదిపాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్నా నా మనసంతా మంగళగిరిలోనే ఉండేది. కుటుంబసభ్యుల్లా ఇక్కడి ప్రజలు తరచూ నన్ను కలుస్తూ నాపై చూపిన ఆప్యాయత మాటల్లో చెప్పలేను. వారందించిన ప్రోత్సాహంతోనే రాష్ట్రవ్యాప్తంగా 3132 కి.మీ.ల పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేయగలిగాను.



జగన్ సర్కారు నాన్నపై తప్పుడు కేసులుపెట్టి 53రోజులు రాజమండ్రి జైలులో పెట్టినపుడు మంగళగిరి ప్రజలు ఇచ్చిన నైతికమద్దతు, మనోధైర్యం జీవితంలో మరువలేను. అత్యంత క్లిష్టపరిస్థితుల్లోనూ తట్టుకుని నిలబడ్డానంటే కారణం నా బలం, బలగమైన మంగళగిరి ప్రజలే.

25 ఏళ్లు నియోజకవర్గాన్ని పాలించిన రెండు కుటుంబాలు చేసింది ఏంటో ప్రజలంతా ఒక్కసారి ఆలోచించాలి. రెండుసార్లు శాసనసభ్యుడిగా పనిచేసిన వ్యక్తి పత్తాలేకుండా పోతే నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా నేను అండగా ఉన్నాను. మంగళగిరి ప్రజలు నా కుటుంబసభ్యులు అనుకొని సేవలందించాను. చిరువ్యాపారులకు తోపుడుబళ్లు మొదలుకొని పెళ్లికానుకల వరకు, వీధుల్లో సిమెంటు బల్లల మొదలు రోడ్లనిర్మాణం, తాగునీటి ట్యాంకర్ల వరకు ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. అరాచకమూకలు అడ్డంకులు సృష్టించినా ఎదురొడ్డి పోరాడి మరీ మంగళగిరి ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నాక్యాంటీన్లు ఏర్పాటుచేశాను.

మహిళాసాధికారత విషయంలో తాత ఎన్టీఆర్, నాన్న చంద్రబాబుగారి నుంచి స్ఫూర్తి పొంది స్త్రీశక్తి కేంద్రాలను ఏర్పాటుచేశాను. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ఇవ్వడమేగాక వేలాదిమంది కుట్టుమిషన్లు అందజేసి సొంతకాళ్లపై నిలబడేలా చేయగలిగాను. ఒకప్పుడు దేశంలోనే పేరెన్నికగన్న మంగళగిరి చేనేతమగ్గాలు కనుమరుగవుతున్న సమయంలో అధునాతన మగ్గాలతో వీవర్స్ శాలను ఏర్పాటుచేశాను.

టాటా తనేరియాతో ఒప్పందం చేసుకుని టెక్నాలజీ, మార్కెటింగ్ మద్దతునిచ్చాను. చేనేత సోదరుల జీవితాల్లో మార్పుతెచ్చి, వారి ఆదాయం పెంచేందుకు నా శాయశక్తులా కృషిచేశాను. స్వర్ణకారుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు నిర్వహించాను. చివరకు పేదింట్లో కుటుంబసభ్యులు చనిపోతే మట్టిఖర్చులు కూడా ఇచ్చి ఇంటికి పెద్దకొడుకులా నిలబడ్డాను.

ఒక వ్యక్తిగానే ఇంత చేసిన నన్ను శాసనసభకు పంపితే ఏవిధంగా సేవచేస్తానో చైతన్యవంతులైన మంగళగిరి ప్రజలు ఆలోచించాలి. వ్యక్తిగతంగా ఎంతచేసినా...మంగళగిరి రూపురేఖలు మార్చడానికి నేను చేయాల్సింది చాలాఉంది. రచ్చబండ కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించిన నేను క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తిగా అధ్యయనం చేశాను. కొండప్రాంతాలు, రైల్వేస్థలాలు, దేవాదాయ, అటవీభూముల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలు పట్టాల్లేక అవస్థలు పడుతున్నారు.

కృష్ణానది చెంతనే ఉన్నా ఇప్పటికీ వేసవికాలంలో గుక్కెడు నీటికోసం ఇబ్బందిపడే పరిస్థితులను కళ్ళారా చూశాను. డ్రైనేజి సౌకర్యంలేక మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లో అపార్ట్ మెంట్ వాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గ్రామాల్లోని రహదారులు నడుములోతు గోతులతో అస్తవ్యస్తంగా తయారయ్యాయి. శ్మశానవాటికల్లో స్థలం లేక చనిపోయిన వారికి గౌరవంగా అంతిమసంస్కారాలు సైతం నిర్వహించలేకపోతున్నామని వివిధ గ్రామాల ప్రజలు చెబుతున్నపుడు ఎంతో ఆవేదన చెందాను.

అధికారంలోకి వచ్చాక మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న వారికి పూర్తి హక్కు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు, పేదలకు 20 వేల ఇళ్లు, స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని మాట ఇస్తున్నాను. మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్ది, పేదరికం లేని మంగళగిరిని చూడాలన్నదే నా సంకల్పం. అందరం కలసి ఆదర్శ మంగళగిరిని తయారు చేసుకుందాం. ఈనెల 13వతేదీన జరగబోయే ఎన్నికల్లో మీ ఇంటిబిడ్డలా ఆశీర్వదించి నన్ను అసెంబ్లీకి పంపండి.

మీ

**నారా లోకేష్**

మంగళగిరి టిడిపి అభ్యర్థి

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 12, మే 2024





# సుజనా చౌదరి అనే నేను మాట ఇస్తున్నా..

- కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటా
- పశ్చిమ ప్రజల కన్నీళ్లను కళ్లారా చూశాను.
- మాతృభూమికి సేవ చేసే అవకాశం ఇవ్వండి

**విజయవాడ, మహానాడు:**
పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి సుజనా చౌదరి కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరిగి నట్టుగా పశ్చిమ నియోజకవర్గమంతా పర్యటించారు. 150 కి పైగా ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. కుల మత వర్గ బేధం లేకుండా అనేక ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో చివరి ప్రచార సభలో సుజనా భావోద్వేగంగా ప్రసంగించారు.

ఎన్నికల ప్రచారం చివరిరోజు అయిన శనివారం భవాని పురం బిజెపి కార్యాలయం నుంచి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ కుమ్మరిపాలెం విద్యాధరపురం చిట్టినగర్ రథం సెంటర్ మీదుగా కాళేశ్వరరావు మార్కెట్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ మధ్యతరగతి రైతుబిడ్డగా మొదలైన ప్రస్థానం ప్రజల ఆశీస్సులతో రాజ్యసభ సభ్యునిగా కేంద్ర మంత్రిగా సుదీర్ఘ కాలం సేవలందించానన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో మాతృభూమి కి సేవ చేసే అవకాశం వచ్చిందన్నారు.

ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్నాయన్నారు. వైసీపీ అరాచక పాలనను తరిమికొట్టేందుకు ఏపీ ప్రజలంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ అవినీతి పాలనకు ముగింపు పలకడానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్లో జరిగిన అవినీతి అరాచకం అక్రమాలు ప్రజల కళ్ళ ముందు కనిపిస్తోందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుస్తానని పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.


విద్యా వైద్యం మౌలిక సదుపాయాలకు సింహభాగం కేటాయించి పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానన్నారు. వైసిపి పాలకుల చేతగానితనంతో యువత గంజాయికి బానిసలుగా మారారన్నారు. యువతను సరైన దారిలో పెట్టడానికి ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేశారన్నారు. మాటల మనిషిని కాదని చేతలతో చేసి చూపిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా రాజధాని అమరావతి నిర్మాణం జరగాలన్న అనుకున్న లక్ష్యం చేరాలంటే ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో చివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందేలా ప్రయత్నం చేస్తానని మాట ఇచ్చారు.

కొండ ప్రాంత ప్రజల కష్టాలను కన్నీళ్లను కళ్ళారా చూశానని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని కుటుంబ సభ్యుడిలా అండగా ఉంటానని మాట ఇస్తున్నా అన్నారు. వైసిపి వామపక్ష పార్టీల సానుభూతిపరులు కూడా అభ్యర్థుల మంచి చెడులను బేరీజు వేసుకొని కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి పశ్చిమ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి పశ్చిమాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని 100% పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ టిడిపి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి బుద్దా వెంకన్న టిడిపి అధికార ప్రతినిధి నాగుల మీరా మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ బిజెపి నాయకులు పైలా సోమినాయుడు జనసేన ఆంధ్రాజోన్ కన్వీనర్ బాడిత శంకర్ టిడిపి మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య పత్తి నాగేశ్వరరావు చిన్న సుబ్బయ్య యేదుపాటి వెంకటరమణి బిజెపి నాయకురాలు రౌతు రమ్యప్రియ జనసేన డివిజన్ ఇంచార్జ్ తిరుపతి అనూష బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల్లోనే బాబు... ప్రజలతోనే బాబు

(మొదటిపేజీ తరువాయి..)



నిలిచిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాజకీయా ల్లోనే కాదు..దేశ రాజకీయాల్లోనూ ఒక చరిత్ర. ప్రతిపక్షంలో ఉన్నా ఐదేళ్లు ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేసి ఎక్కువ సమయం జనంలో ఉన్న నేతగా రికార్డు సృష్టించారు. ఆయన ఎన్నికల ప్రచారంలో రికార్డు స్థాయి సభలు, పర్యటనల్లో పాల్గొన్నా రు. పెద్ద సంఖ్యలో సభలు, రోడ్ షోలు, సమావేశాలు నిర్వహించారు. విరామం, విశ్రాం తి అనేది లేకుండా రోజుకు 3 నుంచి 4 సభల్లో పాల్గొన్నారు. ఎండ, వాన లెక్క చేయకుం డా వందల కిలోమీటర్లు అలుపెరగని ప్రయాణం చేశారు.

### 114 నియోజకవర్గాల్లో ప్రజాగళం, రా కదిలి రా

ఒక్క ప్రజాగళం పేరుతోనే 89 నియోజకవర్గాల్లో చంద్రబాబు సభలు, రోడ్ షోలు జరిగాయి. ఎన్నికల సీజన్లో మార్చి 27 నుంచి ప్రజాగళం పేరుతో విస్తృత పర్యటనలను ఆయన ప్రారంభించారు. ఎన్నికల ప్రచార గడువు ముగిసే సరికి 89 నియోజకవర్గాల్లో సభలు పూర్తయ్యాయి. అంతకు ముందు జనవరి 5 నుంచి రా కదలి రా పేరుతో 25 పార్లమెంటు స్థానాల్లో చంద్రబాబు భారీ సభలు జరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి చేపట్టిన రా...కదలిరా, ప్రజాగళం సభలు కలిపి నాలుగు నెలల్లో 114 నియోజవకర్గాల్లో చంద్రబాబు పర్యటనలు సాగాయి.

### ప్రజావ్యతిరేక విధానాలపై కార్యక్రమాలు

ఐదేళ్ల పాటు ప్రజల్లోనే ఎక్కువ సమయం ఉన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై అలుపెరగని పోరాటం చేశారు. ప్రభుత్వ పన్నులు, విద్యుత్ చార్జీల పెంపు, ధరల మంటపై రెండేళ్ల క్రితం బాదుడే బాదుడుతో పెద్దఎత్తున కార్యక్రమాలు కొనసా గాయి. 2022లో 19 నియోజకవర్గాల్లో బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. తరువా త ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో 2023లో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేశారు. 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి పేరుతో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై కర్నూలు నుంచి పాతపట్నం వరకు 13 జిల్లాల్లో పర్యటించారు. జగన్ చేసిన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై 2023 ఆగస్టులో ఏకధాటిగా 10 రోజులు పాటు పర్యటించి ఆయా సమస్యలపై ప్రభు త్వాన్ని నిలదీశారు. ప్రాజెక్టుల వారీగా జగన్ విధ్వంసాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల తో ఎండగట్టారు.

### అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినా ఆగని పోరాటం

2023 సెప్టెంబర్ 9వ తేదీన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు జైలులో పెట్టారు. బెయిల్పై విడుదలైన అనంతరం మళ్లీ రోడ్డెక్కారు. మునుపటి కంటే స్ట్రాంగ్గా ప్రజా సమస్యలపై నిలదీశారు. అకాల వర్షాల సమయంలో గోదావరి జిల్లాల్లో నాలుగురోజులు పాటు బస చేసి మరీ ధాన్యం కొనుగోళ్ల కోసం పోరాటం చేశారు. తుఫాన్ల సమయంలో క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులు, బాధిత ప్రజలను పరామర్శించారు.

# రాయలసీమ ద్రోహి జగన్

- చిత్తూరును విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతా
- భూ హక్కు చట్టం వస్తే ప్రజల భూములే కాదు వైసీపీ కార్యకర్తల భూములకు రక్షణ ఉండదు
- భూ చట్టం వస్తే ప్రజల మెడకు ఉరి - ఓటుతో మీరెయ్యాలి ఫ్యాన్ కి ఉరి
- వైసీపీకి ఓటేస్తే ప్రజలు జగన్ కి పాలేరులవుతారు
- కుప్పంలో కేజీ బంగారం ఇచ్చినా జగన్ కి ఓటు వేయరు
- పొలాల్లో పిశాచిలా సర్వే రాళ్లపై జగన్ బొమ్మ
- ఆడబిడ్డలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్
- 89 ప్రజాగళం సభలు సూపర్ సక్సెస్
- చిత్తూరు ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

**చిత్తూరు:**
రాష్ట్రంలో గాలి వీస్తుంది. తుఫాను మారుతుంది. అడ్డం వస్తే బంగాళాఖాతంలో తొక్కేస్తాం. జనసేన, టిడిపి లు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది. ఎన్నికల ప్రచారంలో చివర దశను నేను పుట్టిన జిల్లాలోనే పెట్టాలని నిశ్చయించుకున్నాను. నాకు రాజకీయ జన్మనిచ్చిన జిల్లా. నన్ను అభిమానించిన ప్రజానీకం మీరు. మీ గౌరవాన్ని కాపాడటానికి అనునిత్యం పని చేశాను. చిత్తూరు జిల్లాకు మామూలు వ్యక్తి, ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రిగా కూడా వచ్చాను. చిత్తూరు జిల్లా ప్రజలు ఎంతో అభిమానించారు. పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు కట్టించేందుకు కృషి చేశాను.

### హైవే రోడ్ల బీజం పడటానికి కారణం టీడీపీనే

చిత్తూరు జిల్లాలో పరిశ్రమలు రావాలని తిరుపతిని ఎలక్ట్రానిక్ హబ్ గా పెట్టి టీసీఎల్, హీరో, జోహాన్, కార్బన్, డిక్సన్ వంటి కంపెనీని తీసుకువచ్చాను. అభివృద్ధికి మారు పేరు టీడీపీ, అవినీతికి మారు పేరు వైసీపీ. అన్ని జాతీయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేశాం. రోడ్లు అభివృద్ధి చేశాం. దేశంలోనే మంచి రోడ్లు ఉండాలని మలేషియాలో రోడ్లను పరిశీలించి వాజ్ పేయి తో చెప్పి నెల్లూరు - చెన్నై హైవేలకు బీజం వేశాం. ఇప్పుడు అన్ని చోట్ల హైవేలు వచ్చేస్తున్నాయి. టెలీకమ్యూనికేషన్ సెక్టార్ లో డీ రెగ్యులేషన్ తెచ్చాను. అందుకే ఈ రోజు సెల్ ఫోన్లు అందరికి అందుబాటులో వచ్చాయి. నాడు ఆరోజు సెల్ ఫోన్ అంటే కూడు పెడుతుందా అని అవహేళన చేశారు. ఇప్పుడు అందరి చేతుల్లో సెల్ ఫోన్లు ఉన్నాయి.

### సినిమా సెట్టింగ్లను మించిపోయేలా కుప్పం గేట్లు

సాగు నీటి ప్రాజెక్టులు చేపట్టిన వ్యక్తి ఎన్టీఆర్. కృష్ణా జలాలు రాయలసీమకు రావాలని, తెలుగు గంగ, ఎస్ఆర్బీసీ, గాలేరు నగరి ప్రాజెక్టులు చేపట్టారు. రూ.65వేల కోట్లతో అన్ని ప్రాజెక్టులను చేపట్టాను. నేను మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండి ఉంటే అడవిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరు కు నీళ్లు అంది ఉండేవి. ఐదేళ్లుగా ఒక్క ప్రాజెక్టు కట్టాడా? తట్ట మట్టి ఎత్తాడా? సినిమా సెట్టింగ్ల సీఎం వచ్చి కుప్పం గేట్లు పెట్టి, లారీ ట్యాంకెర్లతో నీళ్లు వదిలారు. జగన్ విమానం ఎక్కడంతో నీళ్లు అయిపోయాయి. ఇదే మోసం అంటే. చిత్తూరు జిల్లాలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చే బాధ్యత నాది.

### జగన్ పై ప్రజల్లో తీవ్రమైన తిరుగుబాటు


పాపాల పెద్దిరెడ్డి అవినీతి విచ్చలవిడి పెరిగిపోయింది. పదవులు, హోదాలు, కాంట్రాక్టర్లు అన్ని ఆయనకు, ఆయన కుటుంబం సభ్యులకే కావాలా? తిన్నదంతా మక్కెలిరగదన్ని కక్కిస్తాను. చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒక ఎర్రచందనం స్మగ్లర్. జగన్ ఎర్రచందనం స్మగ్లర్ కు సీట్లు ఇచ్చి జిల్లాను తాకట్టు పెట్టాలనుకుంటున్నారు. స్మగ్లర్లకు ప్రజలు భయ పడాలా? జగన్ పై ప్రజల్లో తీవ్రమైన తిరుగుబాటు ఉంది. రాష్ట్రమంతటా తిరగబడింది. ఎప్పుడూ 40 ఏళ్లల్లో చూడని గాలి వచ్చింది.

### ఐదేళ్లల్లో బాగుపడింది ఆ ఐదుగురే

ఐదేళ్లల్లో రాష్ట్రం ఎంత నష్టపోయింది? ప్రజలు ఎంత నష్టపోయారో చూడాలి. ప్రజల్లో ఆవేదన, కసి, బాధ ఉంది. అనుభవించిన దానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న ఆవేశం ఉంది. 89వ సభలోను ఇదే స్పందన, ఇదే ఉత్సాహం. యువత వీరోచితంగా రోడ్ల మీదకు వచ్చారు. మహిళలు సైతం భయటకు వస్తున్నారు. చిరు వ్యాపారస్థులు అవస్థలు పడ్డారు. పాపాల పెద్దిరెడ్డి ఏ2 విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రెడ్డి, జగన్మోహన్ రెడ్డి లు తప్పా మరెవ్వరూ బాగుపడలేదు. రెడ్లు కూడా బాగపడలేదు. ఏ రెడ్డికైనా ఆదాయం పెరిగిందా? మామిడి తోటలు ఉన్న రైతులు ఎవరైనా బాగుపడ్డారా?

### రాయలసీమలో బలిజలకు ఎందుకు సీటు ఇవ్వలేదు జగన్?

పవన్ సినిమాలోను హీరోనే కాదు నిజజీవితంలోను హీరో. ప్రజలను ఆదుకోవాలని ముందుకు రావడమే కాదు ఎలాంటి త్యాగాలు చేయడానికైనా సిద్ధపడ్డారు. టిడిపి, జనసేన, బీజేపీలు కలిసింది ప్రజల నిలబడాలి, రాష్ట్రం గెలవాలి, పిల్లల భవిష్యత్ బాగుండాలి. నేను జైల్లో ఉన్నప్పుడు పొత్తు పెట్టుకుంటామని చెప్పిన వ్యక్తి పవన్ కళ్యాణ్. జగన్ రాయలసీమలో ఒక్క సీటు బలిజలకు ఇచ్చారా? కమ్మలకు ఎందుకు సీటు ఇవ్వలేదు?



పలమనేరు అమర్ నాథ్ రెడ్డి, పుంగనూరు చెల్లా బాబు, తంబళ్ల పల్లి జయచంద్రారెడ్డి, పీలేరు కిషోర్ కుమార్ రెడ్డి, కాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డికి ఇచ్చాం. బీసీలకు రాయలసీమలో జగన్ ఎందుకు ఇవ్వలేదు. కాని టీడీపీ బోయలు, కురబలకు ఇచ్చాం. బీజేపీ తరుపున కిరణ్ కుమార్ రెడ్డి రాజం పేట నుంచి పోటీచేస్తున్నారు అది సామాజిక వ్యాయం.

### నేరాలు చెయ్యను, చేసిన వ్యక్తికి శిక్షపడే వరకు ఊరుకోను

నిత్యావసర ధరలు, పెట్రోల్ డీజిల్, పన్నులు, ఇంటి పన్ను, చెత్తపన్ను, ఆస్తిపన్ను పెరిగిపోయాయి. పేద వాళ్లకు పూటగడ వడమే కష్టం అయ్యింది. జగన్ రూ.10 బటన్ నొక్కి రూ. 100 కొట్టేస్తున్నారు. సహజ సంపదతో రూ.1000 దోచేస్తున్నారు. జగన్ ఒక అహంకారి, ఒక విధ్వంసకారుడు, ఒక సైకో. నార్త్ కొరియాలో కిమ్ ఉంటే జగన్ జిమ్. ఎవ్వరైనా నవ్వితే కొడ తారు. మీ ఇంట్లో కష్టం వచ్చి ఏడిస్తే కొడతారు. వీళ్ల ముందు కూర్చోలేం. వీళ్లకు తల్లి, తండ్రి, బాబాయ్, చెల్లి కూడా లెక్కలేదు. ఎవరైనా ప్రశ్నిస్తే ఇంటికి గొడ్డలి వస్తుంది. బాబాయ్ పై గొడ్డలి వేటు వేసింది ఎవరు? వాళ్లు తప్పు చేసి నారాసుర అంటూ తప్పుడు ప్రచారం చేశారు. ఈ జిల్లా వాసిగా ఏనాడైనా హత్యా రాజకీయాలు, నేరాలు చేయడం నాకు చేతకాదు. కాని నేరాలు చేసిన వ్యక్తిని తుంగలో తొక్కేస్తాను. నేను తప్పు చేయను చేసిన వ్యక్తిని వదిలిపెట్టను. కోడి కత్తి డ్రామా అయ్యాక, గులకరాయి డ్రామాలాడారు.



### ఎవరైనా ప్రశ్నిస్తే సాక్షితో వ్యక్తిత్వ హననం చేస్తున్న జగన్

టిడిపి వస్తే పథకాలు ఆగిపోతాయని అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లా చెప్పిందే చెబుతున్నారు. నేను వస్తే రెండింతల సంక్షేమం పెంచి ఇస్తాను. 2014-19 అభివృద్ధి, సంక్షేమం చేశాను. కాని జగన్ ఐదేళ్లు బటన్ నొక్కాడు. అందుకు సీఎం కావాలా? పసి పిల్లవాడు సైతం బటన్ నొక్కగలడు. ఉద్యోగాలు సాధించడానికి, పేదవాళ్లను ఆదుకోవడానికి, సంపాదన పెంచడానికి, రోడ్లు వేయడానికి ముఖ్యమంత్రి కావాలి. నేను రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాను. కానీ జగన్ వచ్చిన వెంటనే అమర్ రాజా కంపెనీ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయింది. అంటే భారతీ కంపెనీనే ఉండాలి. మరే కంపెనీ ఇక్కడ ఉండకూడదా? అంటే నేను అధికారంలోకి వచ్చిన వెంటనే భారతీ కంపెనీ మూయించలేనా? ఎవరైనా ప్రశ్నిస్తే సాక్షి పేపర్ ద్వారా క్యారక్టర్ అసాసినేట్ చేస్తారు. అబద్దాలు చెప్పి చెప్పి మీ మైండ్ కరాబు చేసే వ్యక్తి జగన్. మేటల్ క్వారీని పాపాల పెద్దిరెడ్డి కబ్జా చేశారు. కేజీఎఫ్ మాదిరి ఎక్కడికక్కడ తొవ్వేసి ఇష్టానుసారంగా లూటీ చేశారు. కుప్పంలో కేజీ బంగారం ఇచ్చినా జగన్ కు ఓటు వేయరు.

### జగన్కి ఓటేస్తే మీ భూమికి భద్రత లేనట్టే

గతంలో పట్టాదారు పుస్తకంపై రాజముద్ర ఉండేది. కాని నేడు దాని స్థానంలో సైకో ఫోటో వేసుకున్నారు. వీళ్లకు ఈ భూమి జగన్ తాత ఇచ్చాడా? చివరి సారి, చించేసి చెత్తబుట్టలో పారేస్తున్నా. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పుస్తకం ఇస్తాను. రేపటి నుంచి పట్టాదారు పాసు పుస్తకం, రికార్డులు ఉండవు, 10 (1)లు ఉండవు. మీకు జిరాక్స్ కాపీ ఇస్తారు. దానితో బ్యాంక్ లోన్ ఇస్తుందా? అమ్మడానికి వీలు అవుతుందా?
మీ భూమి మీద జగన్ కన్నేశాడు. మీ రికార్డులన్ని అమెరికాలో కంప్యూటర్ లో పెట్టుకున్నారు. అక్కడ జగన్ దళారి పని చేస్తున్నాడు. మీరు భూమి అమ్మాలనుకుంటే ఆ దళారి పర్మిషన్ కావాలి. అది కూడా ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ ను అధికారులకు బదులు జగన్ గుమస్తాను నియమించుకుంటారు. భూమి అమ్మదలుచుకుంటే ఆ మనిషి అడ్డుపడతాడు. మీ భూమి మీరు అమ్మడానికి వీలు లేదు. రికార్డు మారుస్తే మీ జాతకాలు తారుమారవుతాయి. సివిల్ కోర్టు లు కూడా లేవు. హైకోర్టుకు పోవాలి. అక్కడికి పోతే 10 ఏళ్లకు కూడా న్యాయం జరగదు. మీ భూమి మీది కాదు. మీరు జగన్ కు ఓటేస్తే ఆయన దగ్గర మీరు పాలేరులు అవుతారు. మీకు భూమి లేకపోతే మీకు భద్రత పోతుంది.

### ఓటుతో ఫ్యాన్కి ఉరి వేయాలి

భూమి అనేది అందరికి ఆధారం. సెంటు భూమి మధ్య ఎన్నో వివాదాలు వచ్చేవి. కాని జగన్ ఏకంగా మీ మొత్తం భూమి కొట్టేసేందుకు కుట్ర పన్నుతున్నారు. అందుకే ఈ నల్లచట్టాన్ని చిత్తు చిత్తుగా చించేసి చెత్తబుట్టలో పడేస్తాను. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే రెండో సంతకం జగన్ ల్యాండ్ గ్రాబియింగ్ యాక్ట్ రద్దు చేస్తాను. వైసీపీ నాయకుల భూమి కూడా వాళ్లది కాదు. అది కూడా జగన్ రెడ్డిదే. అందరం భూ హక్కు కాపాడుకోవాలంటే మీ మెడకు ఉరి వేశాడు. మీరు ఫ్యాన్కి ఉరి వేయాలి. వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి బంగాళా ఖాతంలో పడేయాలి.

### జన్మభూమిని కాపాడుకునేందుకు విదేశాల నుంచి తరలివస్తున్న ప్రవాసాంధ్రులు

అక్రమంగా జైల్లో పెట్టినందుకు 80దేశాల్లో ప్రపంచ మొత్తం 53 రోజులు నా కోసం పోరాడారు. రుణం తీర్చుకునేందుకు ముందుకు రావడం సంతోషకరం. కొంత మంది నా మీద, పవన్ మీద అభిమానంతో, లక్షలు ఖర్చు పెట్టి ఇక్కడికి వస్తున్నారు. జన్మభూమిని కాపాడుకోవాలి, జన్మనిచ్చిన భూమిని కాపాడుకోవాలి. మళ్లీ సైకో వస్తే రాష్ట్రానికి పుట్టగతలు ఉండవనుకుంటున్నారు. నాడు నేను తెచ్చిన ఐటీ పాలసీతో ఒక రైతు బిడ్డ ప్రపంచ మొత్తం వెళుతున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా మారిపోయారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడి వెళ్లినా తెలుగు వాళ్లు ఉంటారు. తెలుగు వారందరిని గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దుతాను.

### సైకోని ఇంటికి పంపే వజ్రాయుధం ఓటు

### చిత్తూరును విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతాను

చంద్రన్న బీమా ద్వారా సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవ శాత్తు చనిపోతే రూ.10 లక్షలు ఇస్తాం. ఆరోగ్య బీమా రూ.20 లక్షలు ఇస్తాం. బీసీ డిక్లరేషన్ ను తెస్తాను. తెలుగుదేశానికి వెన్నుముక బీసీలు. 40 ఏళ్లుగా ఆదరించారు. రూ.1.50 లక్షల కోట్లతో బడ్జెట్ పెడతాను. కార్పరేషన్లు, ఆదరణ, స్వయం ఉపాధి పెంచుతాను. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకువస్తాను. ఎమ్మార్పీఎస్ కు న్యాయం చేస్తాను. జనాభా దామాషా ప్రకారం న్యాయం చేస్తాను. చిత్తూరుని విద్యా కేంద్రంగా చేసే బాధ్యత నాది.

### మైనారిటీలకు అండగా నిలబడతా

మైనారిటీలను అన్ని విధాలుగా ఆదుకున్నాం. రెండు ఉర్దూ యూనివర్సిటీలు పెట్టాం, ఉర్దూ భాషను రెండో భాషగా చేశాం. హజ్ హౌస్ లు కట్టాం. దుల్హన్, విదేశీ విద్య, ఇమామ్ మౌజన్ లకు గౌరవ వేతనం ఇచ్చాం. ఢిల్లీలో సీఏఏ, ఎన్ఆర్ సీకి మద్దతు ఇచ్చి గల్లీలో గలీజ్ రాజకీయం చేస్తున్నారు. 4 శాతం రిజర్వేషన్ కాపాడతాం. అందరికి న్యాయం చేసే బాధ్యత నాది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024




# ఓటుతో అరాచక శక్తులపై వేటు వేయండి

**మా దగ్గర స్పష్టమైన ప్రణాళిక ఉంది - రాష్ట్రం కోసం కూటమిని గెలిపించండి**

**రాష్ట్ర ప్రజలకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ లేఖ**



***ఓటుతో ఐదేళ్ల జగన్ పాలనకు వేటు వేయాలని టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఏపీ ఓటర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన సమగ్ర ప్రణాళిక, గతి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే సత్తా కూటమికి ఉందన్న చంద్రబాబు.. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు, ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు లేఖ పూర్తి పాఠం ఇదీ..***

**తేది : 11.05.2024**

**విజ్ఞులైన రాష్ట్ర ప్రజలకు,**

రాష్ట్రాభివృద్ధికి, భవిష్యత్ తరాల అభ్యున్నతికి అత్యంత కీలకమైనవి ఈ ఎన్నికలు. మీ ఉజ్వల భవిష్యత్తును, మీ సంక్షేమాన్ని ఆకాంక్షించే శ్రేయోభిలాషిగా ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను.

ఒకవైపు విభజన కష్టాలు, మరోవైపు ఆర్థిక లోటుతో 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రయాణం మొదలు పెట్టింది. సుపరిపాలనతో అనతికాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాం.

బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసి... సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పరుగులెత్తించి, రహదారులు నిర్మించి, పెట్టుబడులు తెచ్చి పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాం. ప్రజా రాజధాని అమరావతి, పోలవరం పనులను శరవేగంతో చేపట్టాం. ప్రతి వర్గానికి ప్రయోజనం కల్పించేలా 100 కు పైగా సంక్షేమ పథకాలు అమలు చేశాం. 2019లో తిరిగి తెలుగుదేశం అధికారంలోకి వచ్చి ఉంటే అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేవాళ్లం.

అలాంటి కీలక సమయంలో మోసపూరిత హామీలు, తప్పుడు ప్రచారాలు, డ్రామాలతో ప్రజలను మోసం చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అధికారం చేపట్టిన తొలి గంట నుంచే విధ్వంస, నిరంకుశ, అరాచక పాలనకు తెరలేపారు. మీ జీవితాలను మార్చడానికి మీరు ఇచ్చిన అధికారాన్ని తన దోపిడీకి సాధనంగా మార్చుకున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో రాష్ట్రాన్ని లూటీ చేశాడు.

పన్నులు, ధరల బాదుడుతో ప్రజల రక్తం తాగారు. వ్యవస్థలను చెరబట్టి.... ప్రశ్నించే ప్రజలను, ప్రతిపక్షాలను అణిచివేశారు.

నేడు వైసీపీ భస్మాసురుల నుంచి రాష్ట్రాన్ని రక్షించు కోవాలి. అందుకు మనకు వచ్చిన అవకాశమే మే 13వ తేదీన జరుగుతున్న ఎన్నికలు. రాష్ట్రాన్ని కాటు వేసిన వైసీపీ ప్రభుత్వంపై ప్రతి ఒక్కరు ఓటుతో వేటు వేయాలి. మే 13న మీరు వేసే ఓటు కబ్జాలకు, బాదుడుకు, అరాచకాలకు ముగింపు పలకాలి.

సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ అనే ఎజెండాతో మీ ముందుకు వచ్చిన కూటమిని ఆశీర్వ దించమని కోరుతున్నా. వచ్చే అయిదేళ్లు రాష్ట్రం కోసం ఏం చేయాలి... రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలి అనే విషయంలో కూటమి వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉంది... విజన్ ఉంది... అందుకే అన్ని వర్గాలను కోరుతున్నా....ఆలోచించి ఓటు వేయండి. నిర్భయంగా, నిజాయితీగా ముందుకు వచ్చి మీ మంచి భవిష్యత్ కోసం ఓటేయండి. మరో నలుగురితో ఓటు వేయించండి. టీడీపీ-బీజేపీ-జనసేన కూటమికి చెందిన లోక్‌సభ, శాసనసభ అభ్యర్థులను నిండుమనసుతో ఓటేసి గెలిపించండి.

సదా మీ సేవలో...

**(నారా చంద్రబాబునాయుడు)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు



# సొంతూళ్లకు వెళ్దాం

**- సోమవారం ఓటేద్దాం**

**- రద్దీగా మారిన జాతీయ రహదారులు**

**- ఛార్జీల మోత**

హైదరాబాద్, మహానాడు

ఐదేళ్లకొకసారి వచ్చే ప్రజాస్వామ్య పండుగలో మేము సైతం భాగస్వామ్యులు కావాలని ఓటర్లు ఆసక్తి చూపుతున్నారు. ఓటేసేందుకు తమ సొంత ఊర్లకు తరలివెళ్తున్నారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ప్రజలంతా స్వస్థలాలకు క్యూ కట్టడంతో రైళ్లు, ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో సీట్లన్నీ నిండుకున్నాయి. దీంతో హైదరాబాద్‌లోని బస్టాండ్‌లలో సందడి వాతావరణం నెలకొంది.

మరోవైపు సరిపడా బస్సులు లేకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వగ్రామాలకు వెళ్లేందుకు కొందరు సొంత వాహనాల్లో వెళ్తుంటే, ఇంకొందరు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు. దీంతో హైదరాబాద్ నగర మంతా దాదాపుగా ఖాళీ అవుతోంది. పదిరోజుల నుంచే బస్సుల్లో సీట్లన్ని నిండుకున్నాయి. ముందస్తు బుకింగ్‌లు అయిపోవడంతో ప్రత్యమ్నాయ మార్గాలవైపు చూస్తున్నారు. ప్రైవేటు వాహనాల్లో వెళ్దాం అనుకుంటే దొరికిందే అనువుగా ఛార్జీలు అధికంగా పెంచేశారని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తొలి సంతకం మెగా డీఎస్సీపైనే

- **వికలాంగులకు ప్రతి నెలా రూ.6 వేల పెన్షన్**
- **సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా**
- **నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్**
- **నరరూప రాక్షసులను కాదు...నడిపించే నాయకున్ని ఎన్నుకోండి**
- **నంద్యాల ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**

నంద్యాల:

భూమి మనది రా.. ఈ జగన్ ఎవుడురా...అనే పాటను సభలో ప్రజలకు వినిపించిన చంద్రబాబు

టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతానని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వికలాంగుల పింఛను రూ. 6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజా గళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...."ఎండను సైతం లెక్కచేయకుండా ఆడబిడ్డలు, కార్యకర్తలు అందరూ సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబర్ 9వ తారీఖు గుర్తొస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితే హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను. రాత్రి ఎవరో వచ్చి నేను ఉన్న బస్సు తలుపు కొట్టారు. ఎవరో దొంగలు వచ్చారనుకున్నా కానీ, దొంగ పోలీసులు వచ్చారు. తెల్లవారు జామున కిందకి వచ్చి ఎందుకొచ్చారయ్యా అని అడిగితే మిమ్మల్ని అరెస్టు చేయడానికి వచ్చాం అని చెప్పారు. నేను మాజీ ముఖ్యమంత్రిని ఎక్కడికి పారిపోను నన్ను అరెస్టు చేయాలంటే కారణం ఉండాలిగా. నోటీసు ఇవ్వాలి కదా ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని అడిగాను దానికి వాళ్ల సమాధానం కారులో ఇస్తాం, సాయంత్రం ఇస్తామని చెప్పి నన్ను బలవంతంగా అరెస్టు చేసి అమరావతికి తీసుకెళ్లారు.

ఆరోపణలు చెప్పకుండా అరెస్టు చేసే అధికారం పోలీసులకు ఉందా? ఇలా చేయడం అన్యాయమా కాదా? తప్పా కాదా? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశాను. 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశాను. 30 ఏళ్లుగా పార్టీ నడిపాను. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాను. అలాంటి నన్నే మామూలుగా అరెస్టు చేశారంటే మీరు ఒక లెక్కా ఈ సైకో జగన్ కి. గత ఐదేళ్లు ఈ పరిపాలనలో ఇలాగే కొనసాగుతుంది. ఈ రోజు సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల సభలు పూర్తవుతాయి. రేపు ఆగితే ఎల్లుండు సైకో జగన్ ని ఇంటికి పంపే రోజు. సైకోని వదిలించుకోడానికి మీరందరూ సిద్ధమా.

**నన్ను చంపుతామని బెదిరించారు**

నా మీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా? జైల్లో నన్ను చంపుతామని బెదిరించారు అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వాళ్లు ఎవరి మెడకు వారు ఉరేసుకోవాల్సి వస్తుంది. నేనెప్పుడూ ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ ఆర్డర్ ని సక్రమంగా నడిపించాను. తిరుపతి దగ్గర 24 క్లేమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆ రోజు నన్ను ఆ వెంకటేశ్వర స్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచే గెలిచి వచ్చిన నేను ఈ సైకో కి భయపడతానా?

**నా శ్వాస ఉన్నంత వరకూ మీకోసమే**

నా శ్వాస ఉన్నంత వరకు తెలుగు జాతికోసం, మీ బిడ్డల భవిష్యత్తుకోసం, పేదవాళ్ల కోసమే పనిచేస్తా. ఈ రోజు రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి చేసి సంక్షేమాన్ని అందించాలి. హైదరాబాద్ అంత అభివృద్ధి జరగడానికి కారణం ఎవరు? ఇప్పుడు అక్కడ ఐటీ ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే. మీరు వాడుతున్న సెల్ ఫోన్లు తీసుకొచ్చాను. సైకో జగన్ తనకి ఫోను లేదు, అడ్రస్ లేదని అబద్దాలు చెప్తున్నాడు. అలాంటి వాడు మిమ్మల్ని ఆదరిస్తాడా. 2014లో ఎన్నో ఇబ్బందులు వచ్చాయి. హైదరాబాద్ ని అభివృద్ధి చేశా కానీ, ఆరోజు రెండు రాష్ట్రాలుగా విడిపోవడం వల్ల చాలా బాధపడ్డాను మీరు కూడా భయపడ్డారు. నేను ఈ రాష్ట్రాన్ని బాగు చేస్తాననే నమ్మకం మాత్రం నాకు ఉంది.

**రాజధాని లేని రాష్ట్రం**

రాజధానిగా అమరావతిని ప్లాన్ చేశాను. హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకుని అమరావతిని రాజధానిగా చేయలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏదంటే మూడుముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటాకాలాడుతున్నాడు. జగన్ విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేస్తాడంట ఇడుపుల పాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి. మనకు రాజధాని లేకుండా నాశనం చేశాడు. గొప్ప రాజధానిని నిర్మించి పోలవరాన్ని 72 శాతం పూర్తి చేసి పోలవరం నీళ్ళు, గోదావరి నీళ్లు రాయలసీమ కు తెచ్చి బనకచర్లకు అందించాలనుకున్నా కానీ, జగన్ పోలవరాన్ని గోదావరిలో ముంచేశాడు.

**అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టీడీపీ**

రాష్ట్రంలో అభివృద్ధిని పుంతలు తొక్కించాను. నంద్యాలకు బై ఎలక్షన్‌కి వచ్చి రోడ్లు వెడల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను. ఐదేళ్లయినా నేను కట్టిన ఇళ్లకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకివ్వ లేదు. కరెంటు స్తంభాలు, శ్మశానాలను కూడా వదిలిపెట్టకుండా ఈ రంగులు పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకుని నేను మొత్తం మార్చేశానని చెప్తున్నాడు. నంద్యాల అభివృద్ధి కావాలంటే అది టీడీపీతోనే జరుగుతుంది. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాను. ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 లక్షల ఉద్యోగాలు కల్పించాను. రెండంకెల అభివృద్ధి చేశా. ఆదాయాన్ని పెంచి 100 సంక్షేమ కార్యక్రమాలు మీకిచ్చాను. దేశంలోని మూడు రాష్ట్రల్లో ఆంధ్రప్రదేశ్‌ని నిలిపే బాధ్యత నాది. 78 ఏళ్లుగా నాకు రాజకీ యంలో అనుభవం ఉంది. ఇప్పటికి 9 వ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా. నా జీవితంలో ఇలాంటి చేతగానీ దద్దమ్మను ముఖ్యమంత్రిగా ఎప్పుడూ చూడలేదు. కోవిడ్ వచ్చినప్పుడు కూడా వర్చువల్ సమావేశాలు పెట్టి మీకోసం పనిచేశా.

**సాగునీటి రంగాలన్నీ సర్వనాశనం**

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి రంగాల్ని సర్వనాశనం చేశాడు. సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రజంటేషన్ నిర్వహించి నందికొట్కూరు, శ్రీశైలం దగ్గర ప్రారంభించి పది రోజుల్లో రాష్ట్రమంతా తిరిగాను. అంగళ్లులో నామీద దాడి చేసి తిరిగి నా మీదే కేసు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టినా దూసుకెళ్తా ఏం చేస్తారో చేసుకోండి అని ముందుకు వెళ్లాను. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. 2019 లో 52 సీట్లకు 42 గెలిపించారు. కులంపేరు, మతం పేరు, చెప్పి ఓట్లు వేయించుకుని మిమ్మల్ని గోదావరిలో ముంచేశాడు. నేను కూడా రాయలసీమ బిడ్డనే ఈ గడ్డపైనే పుట్టాను. మీ అందరి అభిమానంతో రాజకీయల్లో దూసుకెళ్తూ అందరి దగ్గర గౌరవాన్ని సంపాదించా.

**ప్రజలందరికీ కొన్ని ప్రశ్నలు**



మీకు విధ్వంస పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి, డ్రగ్స్, కావాలా? నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? ల్యాండ్ గ్రాబింగ్ కావాలా? నడుములు విరిచే దారుణమైన రోడ్లు కావాలా? రహదారి భద్రత కావాలా? రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేసే దొంగ కావాలా? మీ ఖర్చులు తగ్గించి ఆదాయాన్ని పెంచే నాయకుడు కావాలా?

**గతంలో బాబాయి శవంతో శవరాజకీయం**

జగన్ రెడ్డి మీ బాబాయిని చంపిందెవరు నిజం చెప్పాలి. నీ చెల్లెల్లు అడిగారు, నేను అడిగాను, ప్రజలు అడుగుతున్నారు సమాధానం చెప్పగలవా. కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ప్రజలకొద్దు మీకు సంక్షేమం కావాలి. బాబాయిని గొడ్డలితో చంపి, చెల్లెల్ని కారెక్టర్ గురించి మాట్లాడే వాడిని మీరు నమ్ముతారా? ఆఖరికి తన కన్న తల్లి శీలాన్ని కూడా తప్పుపట్టిన దుర్మార్గుడు జగన్. తల్లిని రాజకీయాలకు ఉపయోగించుకుని అవసరం తీరాక గెంటేశాడు.
మీకోసం నేనొక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చాడు.

చిలకలూరి పేట సభలో జగన్ మాట్లాడారు ఈ ఎన్నికల్లో జగన్ కి ఓటేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పాడు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాన్ని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ల వల్ల ఎవరికీ అభివృద్ధి జరగలేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడా మీ అకౌంట్లకు డబ్బులు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్ని గంటల సమయం పడుతుందో. దొంగ మాటలు చెప్పి రాజకీయ లబ్ది కోసం ఎన్నికల ముందు డబ్బులు ఇస్తానని మాయమాటలు చెప్తున్నాడు. 99 శాతం హామీలన్ని పూర్తి చేశాడంటా. అక్కలకు, చెల్లెల్లకు ఇళ్లు కట్టించాడట. టీడీపీ వచ్చిన తర్వాత సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి పేదవాళ్లకి పంచుతానని హామీ ఇస్తున్నా.

**గొప్ప నాయకుడు పవన్**

నా మిత్రుడు పవన్ కళ్యాణ్ సినీ రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడా నిజమైన హీరో. ప్రజల కోసం పనిచేసే వ్యక్తి. జనసేన జెండాలు పట్టుకుని అల్లు అర్జున్ వస్తే తప్పుడు రాజకీయాలు, చౌక రాజకీయాలు చేశారు. వైసీపీ వాళ్లంతా పనికిమాలిన రాజకీయాలు, చెత్త రాజకీయాలు చేస్తున్నారు. పెద్ద సైకో తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటే చిన్న సైకో నంద్యాలలో ఉన్నాడు. అతనే సండే ఎమ్మెల్యే సండే మాత్రమే వస్తాడు. అతనిని శాశ్వతంగా ఇంటికి పంపిద్దాం.

**మీ భూమి మీ హక్కు**

మీ భూమి మీది కాదంట. జగన్ భూహక్కు చట్టం కింద మీకిచ్చాడట. మీ భూమి పాస్ పుస్తకం పైన రాజముద్ర ఉండాలి లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫొటో కాదు. మన ఆస్తులు మనం అమ్ముకోవాలి అంటే జగన్ రెడ్డి అనుమతి కావాలంట. మన ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు తన దగ్గర పెట్టుకుని, మనకు జిరాక్స్ కాపీలు ఇస్తామని చెబుతున్నారు. ఈ జిరాక్స్ కాపీ ఎందుకు పని కొస్తుంది? ముడ్డి, మూతి తుడుచుకోవడానికి తప్ప. మనలను జగన్ రెడ్డి బానిసలు అనుకుంటున్నారు.

రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బ కొడితే జగన్ రెడ్డి గూబ గుయ్ అనాలి. మనం ఏమీ చేయలేమనే చిన్న చూపుతో మన ఆస్తులకే టెండర్ పెట్టాలని జగన్ రెడ్డి చూస్తున్నాడు. సైకో జగన్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి వైసీపీని, జగన్‌ను భూస్థాపితం చేస్తామని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరిస్తున్నా. నేనొచ్చిన తర్వాత రెండో సంతకం ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును తీసేస్తానని హామీ ఇస్తున్నా.

**మైనార్టీల సంక్షేమాభివృద్ధి కోసం**

అన్న క్యాంటిన్లు, దుల్హాన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా, మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సూరెన్స్ కూడా తీసుకొస్తాను. మైనార్టీలు ఎక్కువగా ఉండే ప్రాంతం నంద్యాల. కర్నూలులో, హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్సిటీలు కట్టించా. ఉర్దూను రెండో భాషగా చేశా. కడప, విజయవాడలో ఆజ్ హౌస్‌లు కట్టించా. దుల్హాన్ ఇచ్చా. ఇమామ్, మౌజామ్ లకు రూ. 5వేలు ఇచ్చా. వైసీపీ నాయకులు ఎన్నార్సీ గురించి, సీఏ గురించి మాట్లడుతున్నారు. పార్లమెంట్ లో దొంగ ఓట్లు వేసి ఎవరు పాస్ చేశారు. ఢిల్లీలో గలీజు రాజకీయలు చేసి గ్లలీ కొచ్చి ఇతరులపై నిందలు వేస్తారు.

మైనార్టీలకు 2014 లో 4 శాతం రిజర్వేషన్లు కాపాడా. మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా. ఆజ్ యాత్రకు వెళ్లే వాళ్లకు లక్ష రూపాయలు సహాయం చేస్తా. ఇమౌములకు మౌజామ్ లకు రూ.10 వేలు ఇస్తా. క్వాజీలకు గుర్తించే బాధ్యత నాది. ముస్లిం ఓట్లన్నీ టీడీపీ కే వేయాలి. మాదిగలకు కూడా ఎ,బి,సి,డి కేటగిరీ పెట్టి న్యాయం చేస్తా. బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. లక్షా యాభై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి వాళ్లకు కూడా న్యాయం చేస్తా. నేను అబ్దుల్ కలామ్ ని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా చేస్తే. జగన్ రెడ్డి అబ్దుల్ సలీం ని వేదించి నలుగురు కుటుంబ సభ్యులను భయపెట్టి చనిపోయేలా చేశాడు.

మిస్బాను పొట్టన పెట్టుకున్నారు. ఇలా అనేక మందిని చంపేశారు. అబ్దుల్ కలాంని ప్రెసిడెంట్ చేసిన పార్టీ కావాలా? అబ్దుల్ సలీంను చంపేసిన పార్టీ కావాలా? రేపు ఎన్నికల్లో క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టీడీపీ అభ్యర్థి ఫరూఖ్ కి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నా.

5

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024

# జగన్‌ను గెలిపిస్తే మాఫియా రాజ్యమే..

**మూడు రాజధానులని కుచ్చుటోపీ పెట్టాడు**

**పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి**

కడప, మహానాడు: రాష్ట్రం మొత్తం మాఫియా మయమైంది.. హత్యా రాజకీయాలు తప్ప మరొకటి లేదని పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ధ్వజ మెత్తారు. కడపలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బహిరంగ సభలో ప్రసంగించారు. వివేకా హంతకుడిని పక్కన పెట్టుకుని తిరుగుతున్నాడు. వైఎస్ పేరును సీబీఐ చార్జిషీట్‌లో పెట్టించి పొన్నవోలుకు పదవి ఇచ్చా రు. ప్రపంచం మొత్తం కడప ఎన్నికల వైపు చూస్తుంది. కడప ఎన్నికలు న్యాయానికి, నేరానికి జరుగుతున్న పోరాటం. ఎవరివైపు నిలబడతారో తేల్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ ఈ పదేళ్లలో విభజన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రానికి వెన్ను పోటు పొడిచిందన్నారు. బీజేపీతో బాబు పొత్తు, జగన్ తొత్తులుగా మారి విభజన హామీ లను తాకట్టు పెట్టారు. అందరికీ రాజధానులు ఉన్నాయి.. మనకు చేతిలో చిప్ప ఉంది. నెత్తిమీద కుచ్చుటోపీ ఉంది. చంద్రబాబు సింగపూర్ అన్నాడు.. జగన్ మూడు రాజధానులు అన్నాడు. వాషింగ్టన్ తలపించే రాజధాని అన్నాడు. పదేళ్లు చేసింది గుండు సున్నా.. ఒక్క హామీ నెరవేర్చలేదు. సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ వచ్చిందా? మద్యపాన నిషేధం చేశారా? ప్రపంచంలో ఎక్కడా లేని బ్రాండ్‌లు ఇక్కడే ఉన్నాయి. వాళ్లు ఏది అమ్మితే అదే తాగాలి. బూమ్ బూమ్, క్యాపిటల్, ప్రెసిడెంట్ మెడల్ అంట. ఇటువంటి ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు.

# ప్రధాని రేసులో ఉంటా..

- **మోదీ ఓ గోబెల్స్!**
- **బీజేపీ దేవుని పేరుతో ఓట్లు దొబ్బి పోయే పార్టీ**
- **ఢిల్లీ లిక్కర్ స్కాం మోదీ రాజకీయ సృష్టి**
- **బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

హైదరాబాద్, మహానాడు:

అవకాశం వస్తే వంద శాతం ప్రధాని రేసులో ఉంటానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శనివారం సాయంత్రం తెలంగాణా భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్టీ ఫిరాయిస్తున్నవి పవర్ ఫ్లవర్స్. నరేంద్ర మోదీ తర్వాత నాయకత్వం పొద్దు తిరుగుడు పువ్వులా తయారైంది. పొద్దు ఎటు తిరిగితే పువ్వు అటు తిరిగినట్లు పవర్ ఎక్కడ ఉంటే అక్కడ ఉంటున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అంటే తెలంగాణా ఎమోషన్. ఆ బాండేజ్ కేసీఆర్‌కు ఉంటది. తుడిచేస్తాం అన్న వాళ్లు పిచ్చోళ్లు అని స్పందించారు.

**మోదీ ఓ గోబెల్స్...దేవుని పేరుతో ఓట్లు దొబ్బిపోయే పార్టీ**

మా పాలన విధ్వంసం అంటే వాళ్ల కంటే మూరు?లు లేరు. అవన్నీ కాగ్ నివేదికలు. ప్రభు త్వంలో ప్రతిరోజూ డబ్బులు జనరేట్ అవుతాయి. ప్రభుత్వం దగ్గర సూట్‌కేసులో డబ్బులు ఉండవు. ముఖ్యమంత్రికి జ్ఞానోదయం అవుతుంది సంతోషం...ఇంకా జరగాలి. బీజేపీ దేవుని పేరుతో ఓట్లు దొబ్బిపోయే పార్టీ అని ఏ ప్రజల్కైతే అసమానతలకు గురవుతున్నారో వాళ్లకు న్యాయం జరగాల్సి ఉంది. రిజర్వేషన్లు తీసేస్తాం అంటే మా పార్టీకి వ్యతిరేకం. ముస్లింల పట్ల ద్వేషం పెట్టుకుని రిజర్వేషన్లు తీసేస్తామంటే కుదరదు. నా దొడ్లో అట్లే ఉంది. ఇవాళ సాయంత్రం తరవాత నీ దొడ్లో ఎట్లుంటదో చూస్కో. రేవంత్ బీజేపీలోకి వెళతాడు అంటున్నారు. నాతో చాలామంది మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేద్దాం అంటున్నారు చూడాలి..రేవంత్ మాట చలవ. అవకాశం వస్తే వంద శాతం ప్రధాని రేసులో ఉంటాను అని వ్యాఖ్యానించారు.

**ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం ఏంటి?**

జిల్లాల విషయంలో ప్రభుత్వం తీరు పనిలేదు అన్నట్లు ఉంది. పనిలేని మంగలి పిల్లి తల గొరిగిండు అన్నట్లు



ఉంది. తెలంగాణా ప్రజల ప్రగతిని ఆశించి ఆ నిర్ణయం చేశాం. జిల్లాలు తీసేస్తే ప్రజలు యుద్ధం చేస్తాం అంటున్నారు. ముఖ్యమంత్రికి ఫోన్ ట్యాపింగ్ కు సంబంధం ఏంటి? మాకు నివేదికలు ఇస్తారు అంతే. వాళ్లు అవి ఎలా నివేదికలు ఇస్తారో సీఎంకు అవసరం లేదు. గూఢచార వ్యవస్థ లేని ప్రభుత్వాలు ఉండవు. రోజూ సీఎంకు మార్నింగ్ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ ఉంటుంది. అది పోలీసుల ఇంటర్నల్ మ్యాటర్. అనుమతి లేకుండా చేయరు. టెలిగ్రాఫ్ చట్టం ప్రకారం జరుగుతుంది. డేటాను డిస్ట్రాయ్ చేసే అధికారం కూడా చట్టంప్రకారం వాళ్లకు ఉంటుంది. ప్యారగాన్ చెప్పులు వేసుకు న్నది, కబ్జాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసు.

**చేతగాని ముఖ్యమంత్రి ఏం చేస్తున్నావ్...**

చేతగాని ముఖ్యమంత్రి ఉంటే పెట్టుబడులు తరలివెళతాయి. గుజరాత్‌కు పరిశ్రమలు తరలిస్తుంటే నువ్వేం చేస్తున్నావ్ మరి రేవంత్ అంటూ ప్రశ్నించారు. మోదీని తట్టుకుని మేం ఫేస్‌బుక్ లాంటి అనేక బహుళజాతి కంపెనీలను హైదరాబాదుకు తెచ్చాం. రైతుబంధు సృష్టికర్తను నేనే. తెలంగాణా వ్యవసాయ రంగానికి జవసత్వాలు తేవాలని మేం రైతుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నాం. 18.36 శాతం రైతాం గం జీఎస్‌డీపీ కాంట్రిబ్యూషన్ ఉందని తెలిపారు.

**ఢిల్లీ లిక్కర్ స్కాం.. మోదీ రాజకీయ సృష్టి**

నేను, అరవింద్ కేజ్రీవాల్ మోదీ కంట్లో నలుసులా ఉన్నాం. అందుకే ఏజెంట్లను పంపారు. ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నించిన బీఎల్ సంతోష్ తప్పించుకున్నాడు. నన్ను, కేజ్రీవాల్‌ను రాజకీయంగా ఒత్తిడి చేయడానికే బీజేపీ ఈ స్కాంకు తెరలేపింది. ముస్లింలు కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీ గెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీ. ఓటు బీఆర్ఎస్‌కు వేస్తే భవిష్యత్తులో హక్కులు కాపాడుకోవచ్చు. ప్రజలకు బీఆర్ఎస్సే శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు.



## అసెంబ్లీకి రా... సొల్లు పురాణం ఎందుకు?

- **పాపాలను సమర్థించుకునే ప్రయత్నం కేసీఆర్‌ది**
- **12 సీట్లతో ప్రధాని అవుదామని పగటి కలలు**
- **రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, మహానాడు:

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్, సీఎం రేవంత్‌పై ప్రతిపక్ష నేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గాంధీభవన్‌లో విద్యుత్, సాగునీరు, తాగునీరు తదితర అంశాలపై శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వర్గం అంటే ఏమిటో చూపలేక తానున్న చోటే స్వర్గం ఉన్నదని నమ్మించి వెర్రి భ్రమలు కల్పించే కేసీఆర్ తాను ఒక్కడినే సర్వజ్ఞుడిని అన్నట్లుగా విర్రవీగుతున్నారని మండిపడ్డా రు. ప్రతిపక్ష నేత కేసీఆర్ పచ్చి అబద్ధాలను నిజాలుగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేసీఆర్ మాటల్లో...ఆయనొక్కడే మొనగాడు**

నేను మాత్రమే మొనగాడిని..ఇతరులంతా అర్భకులు, తెలివి లేని అమాయకులు, మూరు? లు. తాడిని తన్నే మొనగాడినని డబ్బా కొట్టుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. మేము చెప్పేవి అబద్ధాల్కైతే నిజాలు ఏమిటో కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. కేసీఆర్ కోసం అసెంబ్లీని ఎప్పుడ్కైనా సమావేశపరచడానికి మేం సిద్ధమని తెలిపారు. అక్కడ జరిగే చర్చలో ఆయన తన వైఖరిని చెప్పవచ్చు. నిజాలు ఏమిటో.. అబద్ధాలు ఏమిటో తేలిపోతుంది. ప్రజావేదిక అసెంబ్లీకి రాకుండా ఎక్కడో ఇతర వేదికల్లో సొల్లు పురాణం చెబుతున్నారు. దొరికిపోతారనే భయమా? అంటే తప్పు చేశారు అని అర్థం కదా... అందుకే అసెంబ్లీకి రావడం లేదని భావించాలా? నేను ఇంద్రుడిని చంద్రుడిని తనకు తప్ప పాలన ఎవరికీ చేతకాదు అన్నట్టుగా కేసీఆర్ మాట్లాడుతున్నారు. శాసనసభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా కేసీఆర్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో 12 సీట్లు వస్తాయని కేసీఆర్ పగటి కలలు కంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ పెట్టి దేశానికి ప్రధాని అవుతానని అప్పట్లో కూడా పగటి కలలు కన్నారు. ఆ పార్టీకి ఒకటి రెండు చోట్ల రెండవ స్థానం వస్తే చాలా గొప్ప అని ఎద్దేవా చేశారు.

**సుజనా రోడ్‌షోకు**

## బ్రహ్మారథం

విజయవాడ, మహానాడు:

తిరుమల, అయోధ్య తరహాలో ఇంద్రకీలాద్రిని ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుతామని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి చెప్పారు. ముస్లిం మైనారిటీలకు హజ్ హౌస్ నిర్మాణం, అలాగే ఎస్సీ, ఎస్టీలకు చర్చిల నిర్మాణం చేస్తామని చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాలేదని సుజనా దుయ్యబట్టారు. కొండ ప్రాంతాల ప్రజల



జీవన ప్రమాణాలను పెంచుతామని చెప్పారు.

ఇది ధర్మం-అధర్మం మధ్య జరుగుతోన్న యుద్ధమని అభివర్ణించారు. వైసీపీ పాలనలో అంతా విధ్వంసమేనన్నారు. ఏపీలో, దేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని, తాము గెలిచాక 22 డివిజన్లలో కార్యాలయాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున సుజనా రోడ్ షో చేస్తున్నారు. సుజనా రోడ్ షోకు బ్రహ్మాండమైన స్పందన వచ్చింది.

దారిపొడవునా సుజనాకు మద్దతుగా అభిమానులు నినాదాలు చేశారు. సుజనా రోడ్ షోలో టీడీపీ లోక్ సభ అభ్యర్థి కేశినేని శివనాథ్, వంగవీటి రాధాకృష్ణ, బీజేపీ జాతీయ నాయకుడు షానవాజ్ హుస్సేన్, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, టీడీపీ మైనారిటీ నేత నాగుల్ మీరా, బుద్దా వెంకన్న, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వసూల్ హామీ అమలవుతోంది

- **దేశవ్యాప్తంగా ఎన్నికలకు హైకమాండ్‌కు డబ్బు**
- **అవినీతితో తెలంగాణ రాజకీయాలు భ్రష్టుపట్టాయి**
- **కేంద్రంపై రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం**
- **తెలంగాణలో 10కి పైగా సీట్లలో గెలవబోతున్నాం..**
- **ఈసారి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తాం**

హైదరాబాద్, మహానాడు:

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన జన సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయాలు, కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ మూడు దశల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు దాదాపు 200 సీట్లలో విజయం సాధించనున్నాయి. నాలుగో దశలో మరింత భారీ విజయాన్ని సాధించనున్నాం. కచ్చితంగా 400 సీట్లు సాధిస్తాం. జూన్ 4 ఫలితాల్లో దక్షిణ భారతదేశంలో కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో ఎక్కువ సీట్లు బీజేపీ గెలువబోతోందని స్పష్టం చేశారు. తెలంగాణలో 10కి పైగా సీట్లు గెలువబోతున్నాం. 13 సీట్లలో పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉంది. ఓ వైపు ఇండి కూటమి.. రెండోవైపు ఎన్డీయే కూటమి. ఓ వైపు రూ.12 లక్షల కోట్ల అవినీతికి కూటమి, మరోవైపు 25 పైసల అవినీతి కూడా లేని మోదీ కూట మి. అధికార అహం కారం తలకెక్కిన ఇండికూటమి, 23 ఏళ్లుగా సెలవు లేకుండా దీపావళిని కూడా సైనికుల మధ్య జరుపుకునే మోదీ కూటమి ఉంది. ఈ పదేళ్లలో మేం దేశ అంతర్గత భద్రత, ఆర్థిక వ్యవస్థ, మౌలికవసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, స్టార్టప్ వంటి వాటిలో గణనీయమైన ప్రగతిని సాధించాం.

**అవినీతితో తెలంగాణ రాజకీయాలు భ్రష్టుపట్టాయి..**

20 సార్లు లాంచ్ చేసినా రాహుల్ లాంచింగ్‌ను కాంగ్రెస్ విజయవంతంగా చేపట్టలేక పోతోంది. 21వ సారి కూడా అదే విఫల ప్రయత్నం దిశగా వారు పనిచేస్తున్నారు. 2014లో తెలంగాణలో రెవెన్యూ సర్ ప్లస్ ఉండిరది. కానీ ఈ పదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిరది. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్లు లభిస్తే.. ఇవాళ ఒక్క తెలంగాణకే రూ.60 వేల కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా లభిస్తోంది.

మౌలికవసతులు, విమానాశ్రయాలు, జాతీయ రహదారుల కోసం స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుంచి 2014 వరకు వచ్చిన నిధుల కంటే ఈ పదేళ్లలో రెట్టింపు నిధులు మోదీ ఇచ్చారు.



అవినీతి, అక్రమాలు, కుటుంబ రాజకీయాలతో తెలంగాణ రాజకీయాలు భ్రష్టుపట్టాయి. ఈ పరిస్థితిని అర్థం చేసుకున్నారు. బీజేపీని గెలిపించడానికి సిద్ధమ య్యారు.

**ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తాం...**

బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా నడిపేది మజ్లిస్ పార్టీయే. తెలంగాణలో 4 శాతం ముస్లిం రిజర్వేషన్లు.. ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కులను కాలరాయడమే. మేం రాగా నే ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తామని స్పష్టం చేశారు.

**వసూల్ హామీ అమలవుతోంది...**

కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలులో విఫలమైంది. రూ.2 లక్షల రుణమాఫీని సోనియా జన్మదినం రోజు చేస్తామన్నారు. సోనియా ఎన్నవ పుట్టినరోజు అనేది చెప్పలేదు. రైతులకు రూ.15 వేల రైతు భరోసా అన్నారు. అది కూడా చేయలేదు. క్వింటాపై ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వలేదు. మహిళలకు రూ.2500 చేయలేదు. కానీ, హైకమాండ్‌కు ఇచ్చిన ఒక్క హామీని మాత్రం పూర్తిచేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల కోసం తెలంగాణ నుంచి వసూలు చేసి పంపిస్తున్నారు.

**దేశాన్ని ముక్కలు చేయలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది..**

కాంగ్రెస్ నాయకుడు మణిశంకర్ అయ్యర్, కూటమి నాయకుడు ఫారూఖ్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయి. మేం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మేం రిజర్వేషన్లను తొలగిస్తామని దుష్ప్రచారం చేసింది. నా వీడియోను తప్పుగా ఎడిటిం గ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. 370 రద్దు చేస్తామంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. ట్రిపుల్ తలాక్ తొలగిస్తామంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. పర్సనల్ లాను వినియోగంలోకి తెస్తామంటున్నారు. ఇలాంటివి అవసరమా? అని ప్రజలే ప్రశ్నిస్తున్నారు. 2047 నాటికి దేశం అభివృద్ధి పథంలో నిలపాలని మోదీ ప్రయత్నిస్తున్నారు. మరోవైపు దేశాన్ని ముక్కలు ముక్కలు చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. మోదీ ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. మొదటి మూడు దశల్లాగా నాలుగో దశలో నూ బీజేపీకి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరుతున్నాను. మోదీ వచ్చే టర్మ్‌ను పూర్తి చేస్తారు. దీనిపై బీజేపీలో ఎలాంటి అనుమానాలు లేవు. ఇదంతా విపక్షాల కుట్ర.

**92 శాతం హామీలు అమలు చేశాం..**

మేము 13 కోట్ల మందికి టాయిలెట్లు ఇచ్చాం. 14 కోట్ల ఇళ్లకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం..దేశ ఆర్థిక వ్యవస్థను 11 నుంచి 5వ స్థానానికి తీసుకొచ్చాం. మూడో టర్మ్‌లో కచ్చితంగా 3వ ఆర్థిక వ్యవస్థగా నిలుస్తాం. రామమందిరం ఇస్తామన్నాం ఇచ్చాం. మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చాం. చెప్పిన చాలా విషయాలు చేశాం. 92 శాతం హామీల ను అమలు చేసి ఎన్నికలకు వచ్చాం.

**రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం**

మన సరిహద్దులు, దేశ అంతర్గత విషయంలో చొరబడేందుకు ఎవరు ప్రయత్నించినా చూస్తూ ఊరుకోం. వారి భూభాగంలోకి చొచ్చి మరీ దాడిచేస్తాం. తెలంగాణలో పెట్టుబడులు లేకుండా కేంద్రం కుట్ర చేస్తోందన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం. రాష్ట్రాన్ని వారు నడుపుతున్న తీరును చూసి ఎవరూ రాష్ట్రానికి రావడం లేదు. కావాలంటే ప్రధానమంత్రిని కలిసి అడిగితే బాగుంటుంది. అనవసర విమర్శలు సరికాదు. అరవింద్ కేజ్రీవాల్ నిర్దోషి అని కోర్టు తీర్పు ఇవ్వలేదు. కేవలం ఎన్నికల ప్రచారం కోసమే సమ యం ఇచ్చింది. బెయిల్ రావడమే క్లీన్ చిట్ అనుకుంటే అంతకన్నా అమాయకత్వం ఇంకోటి ఉండదు.

**ఎండోమెంట్ చట్టం తొలగింపు అంశం కోర్టులో ఉంది...**

ప్రాంతీయ పార్టీలు తమ వాణిని చెప్పే అధికారం ఉంది. కేసీఆర్‌కు ఆ అధికారం ఉంది. అంతే తప్ప బీజేపీతో పోల్చుకోవాలనుకోవడం హాస్యాస్పదం. ఎండోమెంట్ చట్టం తొలగింపు అంశం కోర్టు ముందుంది. కోర్టు ఏం చెబితే అదే చేస్తాం. బీజేపీ మూడిరట రెండొంతుల మెజారిటీ పదేళ్లుగా ఉంది. మేం ఆ పని చేయాలనుకుంటే ఎప్పుడే చేసే వాళ్లం. మాకు ఆ ఉద్దేశం లేదు. మేం ఆ మెజారిటీని ఆర్టికల్ 370ను రద్దుచేసేందుకు వాడాం. మతపరమైన రిజర్వేషన్లు అసాధ్యం, రాజ్యాంగ విరుద్ధం. ఈడబ్ల్యూఎస్ రిజర్వే షన్లలోకి అందరూ వస్తారు. దేశాన్ని ఉత్తర, దక్షిణాలుగా విభజన చేస్తోంది. ఇప్పటికే దేశాన్ని ఓసారి విడగొట్టారు. వారికి అంతకన్నా ఇంకేం వచ్చు అని వ్యాఖ్యానించారు.

6
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024

## జగన్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది

- ఎప్పుడో బటన్ నొక్కితే డబ్బులు ఎందుకు పడలేదు?
- ఎన్ని దుష్ప్రచారాలు చేసినా కూటమి గెలుపు ఖాయం
- బీజేపీ నేతలు పాతూరి, లంకా దినకర్, సాధినేని యామిని




**విజయవాడ, మహానాడు:**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆ పార్టీ నేతలు బీజేపీ మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం, ప్రత్యేక అధికార ప్రతినిధి లంకా దినకర్, అధికార ప్రతినిధి సాధినేని యామిని విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పాతూరి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అబద్ధాలు, అసత్యాలు, మాయలు ప్రజలకు అర్థ మయ్యాయి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మా అధ్యక్షురాలు పురందేశ్వరి, సుజనా చౌదరి వంటి నేతలపై దూషణలకు దిగాడు. పథకాలను కూటమి పార్టీ అడ్డుకుంటుందని కొత్త పల్లవి అందు కున్నాడు. రెండు నెలల క్రితం బటన్ నొక్కితే డబ్బులు రావడానికి రెండు నెలలు ఎందు కు పట్టింది? అని ప్రశ్నించారు. కొంతమంది అధికారులు జగన్ కోసం తమ అధికారాన్ని దుర్విని యోగం చేస్తున్నారు. అటువంటి వారు జాగ్రత్తపడాలని కోరారు. ప్రజల ఆస్తుల ను కొల్లగొట్టేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి కేంద్రం పెట్టిన ప్రతిపాదనలను తనకు అనుకూలంగా మార్చుకున్నారు. రాజధానిని నాశం చేశాడు. విద్యుత్, ఆర్టీసీ చార్జీ లు పెంచాడు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించి జగన్ దళితులకు అన్యాయం చేశాడు. ఏపీని గంజాయి, డ్రగ్స్‌కు ప్రధాన కేంద్రంగా మార్చాడు. ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ మాఫియా రాజ్యానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది. నవరత్నాలు బదులు 99 తప్పులు చేసిన జగన్‌ను ప్రజలు సాగనంపాలని పిలుపునిచ్చారు.

### కేతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి: లంకా దినకర్

రాష్ట్రంలో ఓడిపోతున్నామని తెలిసి వివాదాలు సృష్టించాలని కుట్ర చేస్తున్నారు. ధర్మవరంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఓటర్లను, ప్రతిపక్ష పార్టీల నేతలను బెదిరిస్తున్నారు. ఇటు వంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాం.. దీనిపై చర్యలు తీసుకోవాలి. బీజేపీకి మద్దతుగా ప్రచారం చేసే వారిపై దాడులు చేసి కొడుతున్నారు. 290 బూత్‌లు ఉంటే 248 బూత్‌లలో వెబ్ క్యామ్‌లు పెట్టే పరిస్థితి తెచ్చారంటే ధర్మవరం నియోజకవర్గంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు వైసీపీకి సమాధానం చెప్పా రని జగన్‌కు అర్థమైంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో కేతిరెడ్డి వంటి వాళ్లే దోపిడీకి తెగబడతారు.

### కేంద్రం నిధులు దారిమళ్లించారు: సాధినేని యామిని

రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక గాలి బలంగా వీస్తుంది. తప్ప కుండా ఓటమి ఖాయమని జగన్ ముఖం చూస్తేనే అర్థమవు తుంది. చెప్పిన అబద్ధాలు పదే పదే చెబుతూ మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. తమ వంతుగా ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నాం. కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇచ్చినా దారి మళ్లించారు.
3.45 లక్షల కోట్లు నిధులు కేంద్రం నుంచి ఇచ్చింది. వాటిని దేనికి వాడారో చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా. బటన్ నొక్కామని పదే పదే చెబుతున్న జగన్ ఆ డబ్బులో కేంద్రం షేర్ ఎంతో ఎందుకు చెప్పడం లేదు. మోదీ ఇచ్చిన నిధులతో పథకాలు అమలు చేస్తూ జగన్ మాత్రం తన సొంత స్టిక్కర్ వేసుకోవడానికి సిగ్గుండాలి.

## ఆర్టీసీ ఎండీకి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ

- ఓటర్లకు అదనపు బస్సుల ఏర్పాటుకు వినతి




**అమరావతి, మహానాడు:**
పోలింగ్‌కు వచ్చే వారికి అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఎండీకి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శనివారం లేఖ రాశారు. ఆర్టీసీ బస్సులు పెంచడం ద్వారా ప్రయాణ సౌకర్యం కల్పించి ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో ఏపీ ఓటర్లు ఓటు వేసేందుకు సొంత ప్రాం తాలకు వస్తారని, వారు వస్తున్నందున రద్దీ నెలకొందన్నారు. ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ బస్టాండ్‌లలో ప్రయాణికుల రద్దీ కనిపిస్తోంది. అవసరమైన బస్సులు అందుబాటులో లేక సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు బస్ స్టేషన్లలో నిరీక్షిస్తున్నారు. ఈ రెండు మూడు రోజులు అదనపు బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణ సౌకర్యానికి ఇబ్బంది లేకుండా చేయాలని విజ్ఞప్తి చేశారు. రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం వల్ల ఓటింగ్ శాతం పెరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

## బీజేపీతో సుస్థిరమైన పాలన

- తీవ్రవాదం, ఆర్థిక సంక్షోభాలకు దూరం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**తార్నాక, మహానాడు:**
బీజేపీతోనే దేశంలో సుస్థిరమన పాలన సాధ్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తార్నాక కాలనీ అసోసి యేషన్ వాసుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన నేను పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ఎలాంటి విపత్కర పరిస్థితి వచ్చినా కార్యకర్తగానే కొనసాగాను. మోదీ నాయకత్వంలో కేంద్రమంత్రిగా విధులు నిర్వర్తిస్తూ ఆర్టికల్ 370 రద్దులో భాగం అయ్యా ను. సుస్థిరమైన బీజేపీ ప్రభుత్వంతో తీవ్రవాదం, ఆర్థిక సంక్షోభం వంటి వాటి నుంచి బయటపడ్డాం. 2014 తర్వాత మోదీ వచ్చాక దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది.
టెర్రరిజంపై జీరో టాలరెన్స్ విధానంతో ముందుకు వెళుతున్నాం. మోదీ మళ్లీ ప్రధాని అయితే రాజకీయాలకు అతీతంగా దేశం మరింత ముందుకు వెళుతుంది. ప్రతిఒక్కరూ పార్టీలకు అతీతంగా దేశం కోసం ఓటింగ్‌లో పాల్గొనడమే కాకుండా తెలిసిన వాళ్లకి ఫోన్ చేసి ఓటేయమని చెప్పాలని కోరారు. బీజేపీ, మోదీని ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## గోడౌన్‌లలో ధాన్యం నిల్వకు మిల్లర్లకు అనుమతి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మహానాడు:**
రైతుల దగ్గర సేకరించిన ధాన్యాన్ని త్వరగా తరలించేందుకు వీలుగా మార్కెట్ కమిటీ లలో ఉన్న గోడౌన్‌లలో ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు మిల్లర్లకు అనుమతి మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఇంకా ధాన్యం అమ్ముకోని వరి రైతులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.





## ముస్లింల అభివృద్ధి, సంక్షేమ నవాబ్ చంద్రబాబు

### తెలుగుదేశానికి ముస్లిం సమాజం అండదండ
### ప్రాంతీయ, జాతీయ స్థాయిలో ఏకపక్షంగా మద్దతు

**విజయవాడ,మహానాడు:**
తెలుగుదేశం ఆవిర్భావం నుంచి నేటి వరకు సెక్యులరిజాన్ని కాపాడిన ఏకైక పార్టీ. ముస్లింలను సామాజిక, ఆర్థిక, రాజకీ యంగా ఆదుకున్నారు. టీడీపీ ఏనాడూ మతపరమై న అంశాల్లో జోక్యం చేసుకున్న దాఖలాలు లేవు. అందుకే మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ బీజేపీతో పొత్తుపెట్టుకోక ముందే తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చింది. ప్రస్తుత ఎన్నికల తరుణంలో దాదాపు 17 ప్రాంతీయ, జాతీయ ముస్లిం సంఘాలు ఏకపక్షంగా టీడీపీకి మద్దతు ఇచ్చాయి. జగన్ రెడ్డి ముస్లింలకు చేస్తున్న అరాచకాలు చూసి తట్టుకోలేక టీడీపీ మేనిఫెస్టోలో ముస్లింలకు జరగబోతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరిశీలించిన తర్వాత ఆల్ ఇండియా తన్జీమ్ ఏ ముఫ్తి యాన్ టీడీపీకి మద్దతు ప్రకటించింది. దియోబంద్ ప్రాంతం నుంచి హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి నేరుగా వచ్చి సంపూర్ణ మద్దతు తెలిపారు. అదేవిధంగా దేశం లోనే ప్రఖ్యాతిగాంచిన జమాతుల్ ఉలేమా ఏ హింద్ సంస్థ జాతీయ అధ్యక్షులు సైతం ముస్లిం సమాజానికి చంద్రబాబు చేసిన ఉపకారానికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్ర ముస్లిం సోదర, సోదరీమణులు ఏకపక్షంగా టీడీపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా దక్షిణ భారతదేశంలోనే పేరు ప్రఖ్యాతులు గడిరచిన సౌత్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సంస్థ 2014లో ఏ విధంగా అయితే టీడీపీకి అండగా నిలిచారో అదే విధంగా 2024 ఎన్నికల్లోనూ మద్దతు తెలియ జేశారు. హైదరాబాద్ అభివృద్ధి చెందటానికి కారణం ఒకరు నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ అయితే రెండో నవాబ్ నారా చంద్రబాబునాయుడు అని ప్రశంసించారు.

### ఆల్ ఇండియా ఉలేమా కౌన్సిల్ మద్దతు

వైజాగ్‌లో మే 10న ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 200 మంది ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. అందులో ఆల్ ఇండియా ఉలేమా కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు ముఫ్తీ మహ్మద్ ఫారుఖ్ ఖాసిమి సైతం పాల్గొని చంద్రబాబుకు అండగా నిలు స్తామని ప్రకటించారు. గతంలో వైసీపీకి మద్దతు తెలిపి జీవితంలో చాలా పెద్ద తప్పు చేశామని ఆ సందర్భాన్ని పురస్కరించుకుని వ్యాఖ్యానించారు. తప్పును సరిదిద్దుకోవాలం టే ముస్లింల అభివృద్ధి కోసం పాటుపడుతున్న చంద్రబాబుతో ముస్లింలు భుజంతో భుజం ఆణించి నడవాలని పిలుపునిచ్చారు. జగన్ అంటే మోసం, కక్ష, అబద్ధం. చంద్రబాబు అంటే దూరదృష్టి, అభివృద్ధి, సంక్షేమమని కొనియాడారు.

### ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ మద్దతు

దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం ఇచ్చి సత్కరించిన చంద్రబాబుకు ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు ఖారి నవీద్ కమాల్ ఖాదిరి మద్దతు ప్రకటించారు.
అదేవిధంగా ఈ ఎన్నికల్లో టీడీపీ మేనిఫెస్టోలో ముస్లింల అభివృద్ధి, సంక్షేమ మేనిఫెస్టో చూసి ఆశ్చర్యపోయి చంద్రబాబుకే రాష్ట్ర ముస్లింలు బాసటగా ఉండా లని పిలుపునిచ్చారు.
వెంటనే ఆఘమేఘాల మీద హైదరాబాద్ చేరుకుని చంద్రబాబును కలిసి మద్దతు ప్రకటించారు. సహజంగా బీజేపీతో ఏ పార్టీ పొత్తు పెట్టుకున్నా ముస్లింలు, ముస్లిం సంఘాలు దూరం కావడం సహజం.
కానీ బీజేపీతో పొత్తు పెట్టుకోక ముందు, పొత్తు పెట్టుకున్న తరువాత కూడా ముస్లిం సమాజం చంద్రబాబుపై ఎటువంటి తారతమ్యం చూపించలేదు. అంతటి విశ్వాసాన్ని, నమ్మకాన్ని చంద్రబాబు ముస్లింలలో పొందగలిగారు. ముస్లింల అభివృద్ధి, సంక్షేమంపై చిత్తశుద్ధి ఉన్న నాయకుడు చంద్రబాబు మాత్రమే. కాబట్టి యావత్ ముస్లిం సమాజం ఏకపక్షంగా సైకిల్ గుర్తుపై ఓటువేసి సువర్ణాంధ్రప్రదేశ్ చరిత్రలో భాగస్వామ్యులు అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు.

## ఓటమి భయంతో టీడీపీపై తప్పుడు ప్రచారం

- చంద్రబాబు, అచ్చెన్నాయుడు పేర్ల మీద ఫేక్ లెటర్లు
- ముస్లిం రిజర్వేషన్‌కు టీడీపీ కట్టుబడి ఉంది
- జాతీయస్థాయిలో చంద్రబాబుకు ముస్లింల మద్దతు
- బీసీలకు దేవుడు చంద్రబాబు...బీసీల ద్రోహి జగన్‌రెడ్డి
- జగన్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం
- చంద్రబాబు వస్తే రాష్ట్రానికి, అన్ని వర్గాలకు మేలు
- శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, ఎమ్మెల్సీలు పంచుమర్తి అనురాధ, అశోక్‌బాబు

**మంగళగిరి, మహానాడు:**
ఓటమి భయంతో వైసీపీ శ్రేణులు చంద్రబాబుపై ముసిం రిజర్వేషన్లు, బీసీలపై తప్పుడు లెటర్లు సృష్టించి దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ నేతలు మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శనివారం టీడీపీ ఎమ్మెల్సీలు పర్చూరు అశోక్ బాబు, పంచుమర్తి అనురాధ, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్ విలేఖరుల సమావేశంలో మాట్లా డారు. ముసిం రిజర్వేషన్లు రద్దు చేస్తారని ప్రచారం చేస్తున్నారని, చేసిన సాయం శూన్యమన్నారు. చంద్రబాబు పాల నలో దాదాపు 45 వేల మందికి రుణాలు ఇచ్చాం. 36 వేల మందికి దుల్హన్ పథకం అమలు చేశాం. విదేశీ విద్యతో రూ.10 లక్షలు ముస్లిం విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇచ్చి ఆదుకున్నారు. ప్రత్యేక ఉర్దూ డీఎస్సీ, జాబ్‌మేళాలను నిర్వహించి ముస్లిం యువతకు ఉద్యోగాలు కల్పించాం. మసీదులు, షాదీఖానాలు నిర్మించారు. ఉర్దూ భాషా వికాసానికి ప్రతి సంవత్సరం ఉర్దూ అకాడమీ ద్వారా రూ.15 కోట్లు ఖర్చు చేశారు. దీన్ని ముస్లిం సమాజం మర్చిపోకూడదని గుర్తు చేశారు.

### బీసీలకు దేవుడు చంద్రబాబు

టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ బీసీలకు దేవుడు చంద్రబాబు. బీసీలు పార్టీ ఏద్కైనా ఉంది అంటే అది టీడీపీ పార్టీ. సబ్ ప్లాన్ నిధులు అనే టైటిల్‌ను తీసుకు వచ్చింది చంద్రబాబు. 50 ఏళ్లకే బీసీలకు పింఛన్ ఇచ్చింది చంద్రబాబు. బీసీలకు రక్షణ చట్టం తెస్తున్నారు. బీసీల సంక్షేమానికి రూ.3700 కోట్లు ఖర్చు పెట్టారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారు. బీసీలకు రెసిడెన్సియల్ సూల్స్‌ను పెట్టారు. బీసీలకు టీడీపీ ఛైర్మన్ పదువులు ఇచ్చారు. 16 యూనివర్సిటీల్లో దాదాపు 11 మంది బీసీలకు వీసీలుగా నియమించారు. జరగబోయే ఎన్నికల్లో బీసీలంతా ఏకమైన జగన్ రెడ్డి నడ్డి విరగ్గొట్టడం తథ్యం. టీడీపీ 161 సీట్లలో గెలవడం ఖాయం.



టీడీపీ హయాంలోనే వారికి న్యాయం జరిగిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కుదించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని మండిపడ్డారు. బీసీలకు సంబంధించి రూ.75 వేల కోట్లు దారిమళ్లించారని, 30 పథకాలను రద్దు చేశారని ధ్వజమెత్తారు. తప్పుడు కేసులు పెట్టి 300 మంది బీసీలను హత్య చేశార న్నారు. జగన్ పాలనలో బీసీలు, మైనార్టీలపై అత్యా చారాలు, హత్యలు పెరిగాయి. పేదల సంక్షేమానికి వాడాల్సిన నిధులు దారి మళ్లించి మోసగించాడని, కార్మిక, కర్షక, నిరుద్యోగ యువతతో పాటు అన్ని వర్గాలకు తీవ్ర అన్యా యం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జాతీయ స్థాయిలో చంద్రబాబుకు ముస్లింల మద్దతు

శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ముస్లిం మత పెద్దలు వచ్చి చంద్రబాబుకు మద్దతు తెలిపారు. చంద్రబాబు లౌకిక వాది. మతసామర స్యాన్ని కాపాడుతారని వారు స్పష్టం చేశారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నానని చంద్రబాబు తెలిపారన్నారు. గత ఐదేళ్లు బీజేపీతో కొమ్ముకాసిన వైసీపీ నేడు బీజేపీని బూచీగా చూపి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా

### అన్ని వర్గాలకు అన్యాయం

ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచాడు. ఆటో కార్మికుల ను ఇబ్బంది పెట్టాడు. భారీ ఫైన్లు వేసి చావబాదాడు. బతుకు జీవుడా అని లోన్లు తెచ్చు కుని ఆటోలు నడుపుకుంటున్న ఆటో కార్మికులు ఆటోలు అమ్ముకునే పరిస్థితికి వచ్చారు. టూరిజాన్ని సర్వనాశనం చేశాడు. టూరిజం మీద ఆధారపడిన కార్మికులు ఉపాధి కోల్పో యారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. ఏపీపీఎస్సీని స్కామ్‌లతో నాశనం చేశాడు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీతో పాఠశాలలను మెర్జ్ చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశాడు. చంద్రబాబు వచ్చిన వెంటనే నూతన విద్యావిధానాన్ని రద్దు చేసి మెగా డీఎస్సీ విడుదల చేస్తాం. పింఛన్ దారులు, భవన నిర్మాణదారులు జగన్ రెడ్డికి బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించడానికి కంకణం కట్టుకున్నారు.

# అమరావతి
కృష్ణా, గుంటూరు





జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com




డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 12, మే 2024

# జగన్ కాసుకో.. అసెంబ్లీ టైగర్ వస్తోంది!

**- ఉండిలో కోలాహలం మధ్య రఘురామకృష్ణంరాజు ప్రచారం**

**ఉండి,మహానాడు:**
ఉండిలో టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన, పలు అపార్టుమెంట్లలో ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఆయనతో కలసి ఫొటోలు తీసుకునేందుకు ఓటర్లు పోటీ పడ్డారు. ముఖ్యంగా మహిళలు ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీలు పడ్డారు. మా ఓట్లు మీకేనని భరోసా ఇచ్చారు. మరికొంతమంది అభిమానులు 'జగన్ కాసుకో.. అసెంబ్లీ టైగర్ వస్తోంది' అంటూ నినాదాలు చేశారు.






పలువురు వృద్ధులు రాజును ఆశీర్వదించారు. అసెంబ్లీకి సైకిల్, పార్లమెంటుకు కమలం గుర్తుకు ఓటేయాలని ఆయన ఓటర్లను కోరారు.

"నామినేషన్‌కు ముందునుంచే ప్రచారం ప్రారంభించినా ప్రజలు నన్ను అక్కున చేర్చుకుని అభిమానించినందుకు కృతజ్ఞతలు. గ్రామాల్లో మాకు బ్రహ్మరథం పట్టినందుకు వారి మేలు మరవను. మా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటన మా పార్టీ శ్రేణుల్లో స్ఫూర్తి, ఓటర్లలో చైతన్యం నింపింది. ఉండిలో మా ఓట్లు చీల్చి శునకానందం పొందాలనుకునేవారికి చంద్రబాబు ఇచ్చిన సందేశమే వాత పెట్టింది. ప్రజలు సైకిల్ గుర్తుకే వేస్తారు. నేను ముందే చెప్పినట్లు చంద్రబాబు ఇక్కడ, మోదీ అక్కడ సీఎం–పీఎంలు ప్రమాణస్వీకారం చేయడం ఖాయం. జగన్ ఇక ఇప్పటినుంచే చుక్కలు లేదా చువ్వలు లెక్కబెట్టుకోవడం మంచిది" అని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు.

# కోళ్ల పెంపకం రైతులకు సబ్సిడీ పునరుద్ధరిస్తాం

- ఐటీసీతో మాట్లాడి ట్రేల పరిశ్రమలకు ప్రాధాన్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**అమరావతి, మహానాడు:**
రాష్ట్రంలో కోళ్ల పెంపకమే జీవనాధారంగా బతికే రైతుల సమస్యలు పరిష్కరిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. 2019కి ముందు ఉన్న ప్రభుత్వం ఈ కోళ్ల పెంపకంపై ఆధారపడి ఉన్న రైతులకు సబ్సిడీ ఇచ్చి ఆదుకునేదని, వైసీపీ ప్రభుత్వం ఆ సబ్సిడీని తీసివేసిందన్నారు. దీంతో కోళ్ల పెంపకంపై ఆధారపడిన రైతులు అనేక విధాలుగా ఇబ్బందులకు గురయ్యారని వివరించారు.



అలాగే కోడిగుడ్లు పెట్టుకునే ట్రేల పరిశ్రమలకు తగిన ప్రాధాన్యం ఇవ్వటం లేదు. ఐటీసీ వారు తెలంగాణా లో ఉన్న వాటికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వటంతో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు దెబ్బతి న్నాయని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఇటువంటి రైతులను ఆదుకునే విధంగా ఐటీసీతో మాట్లాడతాం. రైతులకు ఇచ్చే సబ్సిడీ సైతం పునరుద్ధరిం చేలా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రాజమండ్రి పార్లమెంట్‌లో ఉన్న కొన్ని నియోజకవర్గాలలో కోళ్ల పెంపకంపై ఆధారపడిన రైతులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను ఆదుకునే బాధ్యత ఎన్డీఏ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

# అవినీతిపై రెఫరెండమా.. గ్యారంటీలపై రెఫరెండమా?

(మొదటిపేజీ తరువాయి..)
2500 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం, ఎరువుల సబ్సిడీ, వరంగల్‌లో రైల్ మానుఫ్యాక్చర్ యూనిట్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి.. ఇవన్నీ రాహుల్, రేవంత్‌కు గాడిద గుడ్డులా కనిపిస్తున్నాయా? డబ్బులు ఉన్నాయని అహంకార పూరితంగా మాట్లాడుతున్నారు.

కేంద్రానికి కేసీఆర్ సహకరించలేదని అందుకే అభివృద్ధి జరగలేదని అసెంబ్లీలో రేవంత్ మాట్లాడలేదా? ఇప్పుడేమో నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ఐదేళ్లు అధికారంలో ఉంటే తెలంగాణ భవిష్యత్తు ఏంటో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు ఎక్కడ? పెన్షనర్ల పరిస్థితి దయ నీయంగా మారింది.

**తెలంగాణకు పట్టిన కాంగ్రెస్ క్యాన్సర్ గడ్డ**

కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టర్లు చేసిన పనులకు డబ్బులు విడుదల చేసి వారి నుంచి లబ్ధిపొందారు. కానీ, విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లను పెండిరగ్‌లో పెట్టింది. ఇంతవరకు ఈ ఏడాది ఫీజు విడుదల చేయలేదు. ఆరోగ్య శ్రీ బ్యాలెన్స్ పేరుకుపోతుంది. గ్యారంటీలు అమలు చేయకుండా.. చేశామని అబద్ధాలు చెప్పి ఓట్లు అడుగుతూ రెఫరెండం అంటున్నారు. మీ అవినీతి మీద రెఫరెండమా? మీ ఆరు గ్యారంటీల మీద రెఫరెండమా? తెలంగాణలో బీజేపీకి మంచి ఫలితాలు ఇవ్వాలని ప్రజలను కోరుతున్నా. తెలంగాణకు కాంగ్రెస్ క్యాన్సర్ వలె పట్టి పీడిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై వచ్చే నాలుగేళ్లు తెగించి కొట్లాడతాం. కాంగ్రెస్ నినాదాన్ని బీఆర్ఎస్ ఎత్తుకుని మాట్లాడుతుందని దుయ్యబట్టారు.

**కాంగ్రెస్ పోషించిన పాకిస్తాన్ అడుక్కుతినేలా చేశాం..**

పాకిస్తాన్ దగ్గర ఆటం బాంబులు ఉన్నాయి.. వారికి మనం అణిగిమణిగి ఉండాలని కాంగ్రెస్ నేత ఒకాయన మాట్లాడుతున్నారు. ఈ రోజు ఢిల్లీలో ఉన్నది కాంగ్రెస్ కాదు... బీజేపీ ప్రభుత్వం. పాకిస్థానీ ఎత్తుగడలను తిప్పికొట్టి వాళ్ల తోక కట్ చేసి నడ్డి విరిచాం. పాకిస్తాన్ చంపేవాళ్లు... భారతీయులు చచ్చే వాళ్లు అనే విధంగా కాంగ్రెస్ చూస్తూ ఉంది. పాకిస్తాన్‌ను చిప్ప పట్టుకుని ఎందుకు అడుక్కునే స్థితికి మోదీ తెచ్చారు. పాకిస్తాన్ దగ్గర అణుబాంబులు ఉన్నా భారత్ భయపడదు. అసమర్థతతో కాంగ్రెస్ పాకిస్తాన్‌ను పెంచి పోషించింది. ఇటువంటి కాంగ్రెస్ పుల్వామా మీద మాట్లాడగలదా? కాంగ్రెస్ కూటమి వ్యక్తి ఫరూఖ్ అబ్దుల్లా దేశంలో ఉంటూ పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ పాకిస్తాన్‌కు మద్దతుగా మాట్లాడతారా? ఇష్టమొచ్చినట్టు అబద్ధాలు చెబుతున్నారు. మీ ప్రకటనలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. రజాకార్లతో విరోచిత పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ ప్రజలకు ఉంది.

# సత్తెనపల్లి అభివృద్ధికి సేవకుడిలా పనిచేస్తా..

- టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ
- చివరిరోజు ముమ్మర ప్రచారం

**సత్తెనపల్లి, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆలోచించి ఓటేయాలని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారా యణ పిలుపునిచ్చారు. మీలో ఒక్కడిగా మీ వెంట నడుస్తూ మిమ్మల్ని నడిపించే వాడిని. ఓటేసి గెలిపిస్తే సేవకుడిలా పనిచేసి సత్తెనపల్లి దశ, దిశ మారుస్తానని కోరారు. శనివా రం సత్తెనపల్లి పట్టణంలో చివరిరోజు జోరుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేనేంటో 35 ఏళ్లుగా మీకు తెలుసు. మీ ఇంట్లో ఒకరిగా ఎంతో ఆదరణ చూపించారు. మీ కుటుంబసభ్యుడిలా నన్ను ఆదరిం చారు. మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటా. అందరం కలిసి గత ఐదేళ్లుగా అభివృద్ధికి దూరమైన సత్తెనపల్లిని అభివృద్ధి చేసుకుందామని



పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి నిర్మా ణంతో మన పిల్లల భవిష్యత్తును మార్చుకుందాం.. సంక్షేమ పథకాలతో పేదరికాన్ని రూపుమాపుదాం. సోమవారం జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవ రాయలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు

- పోలీసులకు వీక్లీ ఆఫ్, బకాయిలు మంజూరు
- హెూం గార్డులకు వేతనాలు పెంపు, పోలీస్ రిక్రూట్ మెంట్‌లో 4% రిజర్వేషన్
- వెలిగొండ పూర్తి చేస్తా గోదావరి నీటితో ప్రకాశంలో ప్రతి ఎకరాకు నీరిస్తా
- ఆస్తి అడిగిన చెల్లిని పెయిడ్ బ్యాచ్‌తో బూతులు తిట్టిస్తున్న సైకో ఈ జగన్
- పోస్టల్ బ్యాలెట్ల ఓటింగులో ఉద్యోగుల పోరాటం స్ఫూర్తిదాయకం
- పేకాట, క్యాసినో డాన్‌ను జగన్ రెడ్డి ఇక్కడ ఎమ్మెల్యేగా నిలబెట్టాడు
- ఎర్రచందనం దొంగను ఎంపీగా నిలబెట్టాడు
- పోలింగ్ బూత్‌కు వెళ్లే ముందు మీ పిల్లల భవిష్యత్తును ఒక్కసారి గుర్తు చేసుకోండి
- ఒంగోలు ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**ఒంగోలు :**
ఎన్నికల ప్రచారం చివరికి వచ్చింది. మరో రెండు రోజుల్లో ఎన్నికలున్నాయి. ప్రజాగళం 87వ సభ ఇక్కడ నిర్వహిస్తున్నాం. ఎక్కడ చూసినా ఇదే స్థాయి స్పందన. పోలింగ్ రోజున ఇంతకు మించిన ఉత్సాహం చూపించాలి. ఓటు వేసే ముందు ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న అవస్థల గురించి ఆలోచించండి. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజల ఆదాయం పెరగలేదు. జీవితాల్లో మార్పులు రాలేదు. ఖర్చులు పెరిగాయి.

జీవన ప్రమాణాలు దిగజార్చారు. ఎన్నికలకు ముందు నెత్తిన చెయ్యి పెట్టి, బుగ్గలు నిమిరి ముద్దులు పెట్టి, అధికారంలోకి వచ్చాక బాదుడే బాదుడు.జగన్ రెడ్డి బాదుడుకు బలవ్వని పౌరుడే లేడు. దీనికి తోడు దాడులు, దౌర్జన్యాలు, తప్పుడు కేసులు, వేధింపులు, అరెస్టులు, కూల్చివేతలు, సెటిల్మెంట్లు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి సైకోని ఎప్పుడూ ఎక్కడా చూడలేదు. మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి ఇప్పుడు ఓట్లు అడగడానికి సిగ్గుందా?

13వ తేదీన ప్రజల తిరుగుబాటు కనిపిస్తుంది. 13న జరిగే పోలింగు రాజకీయ పార్టీల కోసం కాదు.. ప్రజల బతుకుల కోసం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే పాలన సాధించుకోవడం కోసం. పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం కోసం. ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా యువతను దగా చేశాడు ఈ సైకో. డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ హామీలిచ్చాడు. ఒక్క డీఎస్సీ పెట్టలేదు. ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. యువతలో మొదలైన తిరుగుబాటు, వారి ఉత్సాహం చూస్తుంటే బోర్డర్లో ఉన్న సైనికుల్లా కనిపిస్తున్నారు. జగన్ రెడ్డి అరాచకాన్ని అణచివేసేందుకు సిద్ధంగా కనిపిస్తున్నారు.

ఒక సిద్ధాంతానికి కట్టుబడి ప్రజల కోసం పని చేస్తున్న నాయకుడు పవన్ కల్యాణ్. తన భార్యల గురించి జగన్ రెడ్డి మాట్లాడితే పవన్ కల్యాణ్ మాట్లాడిన మాటలకు జగన్ రెడ్డీ తల ఎక్కడ పెట్టుకుంటావ్. రాజకీయాల్లో కుటుంబ సభ్యుల గురించి, వ్యక్తిగత విమర్శలు చేయడం అత్యంత హేయం. సొంత చెల్లిని కూడా అవమానించేవాడిని సైకో అనకుండా ఇంకేమైనా అంటామా?

ఇలాంటి సైకో మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా రక్షణ ఉంటుందా? నన్ను అరెస్టు చేస్తే 80 దేశాల్లో



సంఘీభావం తెలిపారు. అది నా సత్తా. దేశంలో ఎక్కడెక్కడో ఉన్న వారంతా కూడా పార్టీ కోసం పని చేస్తున్నారు. ఒక నాయకుడి కోసం అతని వల్ల బాగుపడిన వారు పోరాడుతామని ముందుకొస్తే అంత కంటే ఏం కావాలి? ఈనెల 13న జగన్ రెడ్డి కబ్జాలు, అరాచకాలు, అవినీతికి ముగింపు పలకడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ?

మన తాత.. మన తండ్రి నుండి మనకు వచ్చిన భూముల పత్రాలపై ఈ జలగ ఫోటో ఏంటి? మన వారసత్వం, మన కష్టార్జితంపై ఈ సైకో ఫోటో వేసుకోవడమేంటి? మనం అడగమని ఏమైనా చేస్తాననేలా వ్యవహరిస్తున్నాడు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నా.. ఏ ప్రభుత్వ పథకంపై అయినా నా ఫోటో ఉందా? గతంలో ప్రభుత్వ రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తే.. ఇప్పుడు సైకో తన ఫోటో వేసుకుంటున్నాడు. అధికారంలోకి రాగానే.. ప్రభుత్వ రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తాను.

జగన్ రెడ్డికి ప్రజల ఆస్తిపై కన్ను పడింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ఒక కుట్రపూరితమైన జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాడు. మన భూముల రిజిస్ట్రేషన్స్ కు సంబంధించిన పత్రాలు తన వద్ద పెట్టుకుని జిరాక్స్ పేపర్లు ఇస్తాడంట. భూ రికార్డులన్నీ తన దగ్గర పెట్టుకుని మీ భూమి అమ్మాలన్నా, తాకట్టు పెట్టాలన్నా అతని అనుమతి తీసుకోవాలి. 13వ తేదీన జగన్ రెడ్డి చీటీ మనమంతా ఏకమై చించాలి. ప్రజల భూములపై కన్నేసిన జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టే వరకు నిద్ర పోవద్దు.

అప్పుడెప్పుడో జనవరిలో బటన్ నొక్కితే ఇప్పటి వరకు డబ్బులేయకుండా.. ఎన్నికలకు ముందు ఇస్తానంటున్నాడు. ఇది ఎన్నికల కోసం చేస్తున్న డ్రామా కాదా? అందుకే ఎన్నికల కమిషన్ చెప్పింది.. అప్పుడెప్పుడో బటన్ నొక్కావ్. ఇప్పుడు డబ్బులేస్తామంటే కుదరదని. ఇలాంటి దుర్మార్గుడికి మరోసారి ఓటేస్తామా?

చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని జగన్ రెడ్డి.. మిగిలిన వారికి న్యాయం చేస్తాడా? ఏ అన్న అయినా.. చెల్లెలి జీవితం బాగుండాలి, ఆస్తిలో వాటా కాదు అవసరమైతే మొత్తం ఇస్తానంటారు. కానీ, ఈ దుర్మార్గుడు చెల్లిని సైతం బూతులు తిట్టిస్తున్నాడు. ఇలాంటి సైకోని ఈ ఆడబిడ్డలు క్షమిస్తారా? నా తల్లి కష్టం చూసి.. దీపం పథకంతో వంట గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయించాను. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించాను. ఉద్యోగాలు, చదువుల్లో రిజర్వేషన్లు కల్పించి మెరుగైన విద్య అందించాను. అలాంటివన్నీ నాశనం చేసిన దుర్మార్గుడు ఈ జగన్ రెడ్డి. నాడు మనం తీసుకున్న నిర్ణయాలతో ప్రతి గడపనా ఒక ఇంజనీర్, ఒక డాక్టర్ ఉండే పరిస్థితి నెలకొంది.

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తా. గోదావరి నీటిని నాగార్జున సాగర్ కుడి కాలువకు తీసుకొచ్చి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాను.మీ ఇంట్లో పెద్ద కొడుకుగా ఉంటానని గతంలోనే చెప్పాను. దళితులెప్పుడూ తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారు. గతంలో ఏబీసీడీ కేటగిరీ తీసుకొస్తే.. రాజశేఖర్ రెడ్డి వల్ల దెబ్బ తగిలింది. అధికారంలోకి వచ్చాక జిల్లాల వారీగా కేటగిరైజేషన్ తీసుకొస్తాను.

. ఎన్ఆర్సీ, సీఏఏ బిల్లులకు పార్లమెంటులో మద్దతిచ్చి.. ఇప్పుడు సిగ్గు లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నాడు. నేను బహిరంగంగా పొత్తు పెట్టుకున్నాను. కానీ, ఈ జగన్ రెడ్డి జీవితమంతా చీకటి పొత్తులే. నేను రాష్ట్ర కోసం పొత్తు పెట్టుకుంటే.. జగన్ రెడ్డి తన కేసుల కోసం లాలూచీ పడ్డాడు.

బ్రాహ్మణ కార్పొరషన్ ఏర్పాటు చేసి నిధులిస్తే.. ఈ జగన్ రెడ్డి మొత్తం నాశనం చేశాడు. అదే సమయంలో ప్రతి దేవ స్థానంలో బ్రాహ్మణులకు అవకాశాలు కల్పిస్తాను. సమాజంలోని అన్ని వర్గాల వారిని అండగా ఉంటాను. వైశ్యులు వ్యాపారాలు కూడా చేసుకోలేని దుస్థితి కల్పించారు. జగన్ రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తే.. వ్యాపారాలను లాక్కుని అందులో వైశ్యుల్ని కూలీలుగా పెడతాడు. ఆక్వా రంగాన్ని బాగు చేస్తాను.

ఒక్కడ ఒక ఎమ్మెల్యే ఉన్నాడు. అతన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. పేకాట ఆడుతాడు. క్యాసినోకు వెళ్తాడు. మంత్రిగా ఉంటూ డబ్బులు దొబ్బేశాడు. అలాంటి వ్యక్తిని తీహార్ జైలుకు పంపిస్తారా.. అసెంబ్లీకి పంపిస్తారా? మరోవైపు.. దామచర్ల జనార్ధన్ అజాత శత్రువు. నమ్ముకుంటే ప్రాణం ఇచ్చే వ్యక్తి. ఐదేళ్ల పాలనలో ఈ ఎమ్మెల్యే ఏమైనా అభివృద్ధి చేశాడా? రూ.2516 కోట్ల ఖర్చుతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన దామచర్ల జనార్ధన్ ఒకవైపు.. చిల్లు గవ్వ పని చేయని సన్నాసి మరోవైపున్నారు. భూ కబ్జాలు, నకిలీ స్టాంపులు, ఫోర్జరీ సంతకాలు. ఈ ఎమ్మెల్యే చరిత్ర ఇంకేమైనా ఉందా?

ఈ రోజు మనం తిరుగుబాటు చేయకుంటే.. మన ఆస్తులకు రక్షణ ఉండదు. మన జీవితాలకు భద్రత ఉండదు. ఈ రాజకీయ రౌడీలను అణగదొక్కుతా. తప్పు చేయాలంటే భయ పడే పరిస్థితి తీసుకొస్తాను. ఎర్రజర్ల కొండ దగ్గర పట్టాలిచ్చి రూ.40 కోట్ల విలువైన మట్టి కొట్టేసిన స్మగ్లర్ ఇక్కడి ఎమ్మెల్యే. మరోవైపు.. ఒంగోలు నగరంలో ఎమ్మెల్యే మామూళ్లకు ప్రతి ఒక్క వ్యాపారీ బలైపోయారు.

నల్లమల అడవుల్లోని ఎర్రచందనం మొత్తం కొట్టేసిన



దొంగని తీసుకొచ్చి ఇక్కడ ఎంపీగా నిలబెట్టారు. లారీల్లో బట్టలు, లారీల్లో బియ్యం, లారీల్లో డబ్బులు తెస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులు ఎక్కడా చూడలేదు. మా ఇంట్లో 22 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాం. కానీ, ఐదేళ్లలో ఇంత సంపాదించడం చూస్తే కళ్లు తిరుగుతున్నాయి. వీళ్ల దోపిడీ చూస్తుంటే మరోసారి ముఖ్యమంత్రిగా గెలిస్తే రాష్ట్రాన్ని ఉంచుతారా? మాగుంట శ్రీనివాసులు ఎక్కడైనా రూపాయి తప్పు చేయడం చూశారా? దశాబ్దాలుగా వ్యాపారాలు చేస్తున్నాడు. మచ్చ లేకుండా నడుచుకున్నాడు. స్మగ్లర్లు, ల్యాండ్ గ్రాబర్లు, ఇసుక మాఫియా, మద్యం డాన్స్ తప్ప మంచి వారు వైసీపీకి అవసరం లేదు.

ఉద్యోగులకు హామీ ఇస్తున్నా. పోస్టల్ బ్యాలెట్ల ఓటింగులో మీ చొరవ అభినందనీయం. అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వకపోతే డిమాండ్ చేశారు. క్యూలైన్లలో నిలబడి మరీ ఓట్లు వేశారు. 85శాతం ఓటింగ్ ఒక చరిత్ర. వీరి చిత్తశుద్ధి చూశాక నాకు బాధ్యత పెరిగింది. జీతాలు పెంచడానికి పీఆర్సీ ఇస్తాను. ఇంటీరియం రిలీఫ్ ఇస్తాను. పోలీసులకు హామీ ఇస్తున్నా వీక్లీ ఆఫ్ అందిస్తా. హెూం గార్డుల జీతాలు పెంచుతా. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పరిష్కరిస్తా. తక్కువ ధరకు ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టుకోవడానికి తోడుంటాను. అన్ని రకాల సదుపాయాలు కల్పించి అండగా నిలుస్తా.

అంగన్వాడీ, ఆశ వర్కర్లను కూడా అండగా నిలుస్తాను. హెూం గార్డుల జీతాలను రూ.24 వేలకు పెంచుతాను. పోలీస్ రిక్రూట్ మెంట్లో హెూం గార్డులకు 4శాతం రిజర్వేషన్లు కల్పిస్తా. పొదుపు సంఘం యానిమేటర్లు, గోపాలమిత్ర, ఆరోగ్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పిస్తాను. చేతి వృత్తులందరికీ న్యాయం చేస్తాను. డ్రైవర్లకు ఏటా రూ.15 వేలు అందిస్తాను. క్రిస్టియన్ ఆస్తులు కాపాడి వారకి రక్షణగా నిలుస్తాను. అన్ని వర్గాలను ఆదుకునే బాధ్యత నాది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
8
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024



## రాష్ట్రంలో కూటమికి
# 25 పార్లమెంట్ స్థానాలు

- కూటమి గెలుపుతోనే వికసిత్ ఆంధ్రప్రదేశ్
- జగన్ పాలనలో అన్ని వర్గాలకు ఇబ్బందులు
- మోడరన్ లాలూ యాదవ్ లాగే ఆయన పాలన
- మతప్రాతిపదికన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం
- ఈడబ్ల్యూఎస్ కోటాలో అగ్రవర్ణ ముస్లింలకు రిజర్వేషన్లు
- కేంద్ర మాజీ మంత్రి షానవాజ్ హుస్సేన్

**విజయవాడ, మహానాడు:**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి షానవాజ్ హుస్సేన్ విలేఖ రుల సమావేశంలో మాట్లాడారు. ఏపీలో 25 పార్లమెంటు స్థానాలు బీజేపీ కూటమి గెలుస్తుంది. 272 ప్లస్ అని 2014లో అన్నపుడు 283 ఇచ్చారు, 300 ప్లస్ అని 2019 లో అన్నపుడు 329 ఇచ్చారు.. ఇప్పుడు 400 ప్లస్ అంటున్నాం. ఏ రిజర్వేషన్‌కు మేం వ్యతిరేకం కాదని, మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశా రు. ఈడబ్ల్యూఎస్‌లో ముస్లిం అగ్ర కులాలకు కూడా రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. మోడరన్ లాలూ యాదవ్ లాగా ఇక్కడ మద్యం, ఇసుక, మైనింగ్ జరుగుతున్నాయి. ఏపీలో మూడు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి.. ఆంధ్రప్రదేశ్‌ను వికసిత్ రాష్ట్రంగా ఉంచటానికి డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని, మోదీ గ్యారంటీ, బాబు ష్యూరిటీ, పవన్ కమిట్మెంట్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, వైసీపీ రెండు పార్టీలు ఒకటే సిద్ధాంతంతో పనిచేస్తున్నాయని తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సుజనాచౌదరిని గెలిపిస్తే విజయవాడ అభివృద్ధి చేసి చూపిస్తారని వ్యాఖ్యానించారు. కూటమి గెలిస్తే గుజరాత్, రాజస్థాన్ ఏ విధంగా అభివృద్ధి చెందాయో ఆంధ్ర ప్రదేశ్‌ను కూడా అలాగే అభివృద్ధి చేసి చూపిస్తారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేజ్రీవాల్ ప్రచారం చేసుకోవడానికి మాత్రమే బెయిల్ పొందారు. కేజ్రీవాల్‌కి ఇచ్చింది భారతరత్న కాదు.. జైల్‌రత్న...అంత ఎగిరెగిరి పడొద్దని హెచ్చరించారు.

**పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్లలో నియంత పాలన సాగిందన్నారు. పేరుకే డిప్యూటీ సీఎంలను నియమించి వారికి పదవి మాత్రమే అలంకారప్రాయంగా ఉండేలా చేశారు. జగన్ రాజకీయ నాయకులను మొత్తం భూస్థాపితం చేసి అవినీతి పాలన చేశాడు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇప్పటికీ అభివృద్ధి చేయకపోవటం చాలా దురదృష్టకరమన్నారు. కొండ ప్రాంతాలలో నివసించే ప్రజలు, వారి జీవన విధానం చాలా కష్టతరంగా ఉంది. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లు ఇలా చాలా సమస్యలు ఉన్నాయి. ఆధ్యాత్మిక క్షేత్రం దుర్గగుడిని అభివృద్ధి చేయలేకపో యారు. వెండి సింహాలు మాయం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో జగన్ ప్రజలను మోసం చేస్తున్నారు. వాలంట ర్లను ఎలా మోసం చేశాడో అలాగే ఈ యాక్ట్ పేరుతో ప్రజలను మోసం చేయటానికి సిద్ధమయ్యారని విమర్శించారు. ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్, వల్లూరు జయప్రకాష్, యామినీ శర్మ, కిలారి దిలీప్, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, యాళ్ల దొరబాబు, మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, ఖుద్దూస్, వాసిరెడ్డి చైతన్య, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# కూటమికి రిపబ్లికన్ పార్టీ మద్దతు

- రెండు స్థానాల్లో అభ్యర్థుల ఉపసంహరణ
- స్వాగతించిన టీడీపీ నేత వర్ల రామయ్య

**విజయవాడ,మహానాడు**
రాష్ట్రంలో కూటమికి బేషరతు మద్దతు ఇస్తున్నట్లు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధినేత, కేంద్రమంత్రి రాందాస్ అత్వాలే ప్రకటించారు. శనివారంలో విజయ వాడలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్‌లో తెలుగుదేశం, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియాలు ఉమ్మడిగా మీడియా సమావేశం నిర్వహించారు. టీడీపీ తరపున పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ కూటమికి మద్దతు తెలపడానికి వచ్చిన కేంద్రమంత్రి రామ్‌దాస్ అత్వాలేకు కృతజ్ఞతలు తెలిపారు. అత్వాలే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమికి మద్దతు తెలిపి విజయంలో భాగస్వాములు కాబోతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. విజయవాడ పార్లమెంటు అభ్యర్థి పేరం శివనాగేశ్వర్‌రావు గౌడ్, అమలాపురం పార్లమెం ట్ అభ్యర్థి కాపా కళ్యాణ్ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు కోడూరి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ఘన విజయం ఖాయం

- జూన్ 12న చంద్రబాబు ప్రమాణస్వీకారం
- వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:**
రాష్ట్రంలో కూటమి ఘన విజయం సాధించడం, జూన్ 12న ముఖ్యమంత్రిగా చంద్రబా బు ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనే యులు ధీమా వ్యక్తం చేశారు. కనీసం 155-160 సీట్లు గెలిచి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాబో తుందని స్పష్టం చేశారు. శనివారం చివరిరోజు వినుకొండలో ఆయన ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు. పలు వార్డుల్లో ప్రచార రథంతో రోడ్‌షో నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలును ఆశీర్వదించాలని కోరారు.

**బొల్లా అహంకారాన్ని దించబోతున్నారు**

పాలించమని ప్రజలు పట్టం కడితే అధికారం అడ్డం పెట్టుకుని భూకబ్జాలు, దౌర్జన్యాలు దుర్మార్గాలు చేస్తూ ప్రజల పట్ల అహంకారంగా వ్యవహరిస్తున్నఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు అహంకారాన్ని ప్రజలు దించబోతున్నారనిజి.వి.ఆంజ నేయులు అన్నారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో విలే ఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమి భయంతో ఎన్నికల సజావుగా జరగకుండా అడ్డుకునేం దుకు కుట్రలు చేస్తున్నా రని, కేంద్ర బలగాలను పెంచి వినుకొండలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# పోలింగ్ తర్వాత రోజు లీవ్ మంజూరు చేయాలి

- ఎన్నికల ప్రధానాధికారికి ఏపీ జేఏసీ వినతి

**అమరావతి, మహానాడు:**
ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు మే 12 నుంచి 13వ తేదీ పోలింగ్ రోజు రాత్రి వరకు పనిచేయాల్సి ఉంటుందని, కొన్ని చోట్ల మరుసటి రోజు తెల్లవారుజాము వరకు పనిచేస్తారని అందువల్ల పోలింగ్ తర్వాత రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయా లని ఏపీ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు శనివారం వెలగపూడి సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 14న ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించిం దని తెలిపారు.

సీఈవో ను కలిసిన వారిలో అమరావతి జేఏసీ రాష్ట్ర చైర్మన్



బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు, అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధి కారి వి.వి.మురళి కృష్ణనాయుడు ఉన్నారు.

## ఓటింగ్‌లో పాల్గొనండి..
# ధర్మాన్ని గెలిపించండి

- గుంటూరులో స్థానికులనే గెలిపించుకుందాం
- బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్

**అమరావతి, మహానాడు:**
జగనాసుర పాలనను ఓటు అనే ఆయుధం ద్వారా అంత మొందించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ పిలుపునిచ్చారు. బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యా లయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 13న జరిగే ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్య ర్థిగా నసీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ అభ్యర్థిగా గల్లా మాధ విలను, గుంటూరు పార్లమెంటు పరిధిలోని శాసనసభ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి ధర్మాన్ని గెలిపించాలని కోరారు. గుంటూరు నగరంలో ఉన్న ఈ ముగ్గురు అభ్యర్థులు స్థానికులని, వైసీపీ అభ్యర్థి విడుదల రజిని స్థానికేతరురాలు అని



తెలిపారు. ఓటింగ్ రోజు న ప్రతిఒక్కరూ ఇంటి నుంచి బయటకు వచ్చి ఓటింగ్‌లో పాల్గొని మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

# తేడా వస్తే చావడానికైనా..చంపడానికైనా సిద్ధం

- దొంగ ఓట్లు, బూత్‌లలో ఏజెంట్లను బెదిరిస్తే సహించం
- పులివెందులలో ఓటుకు రూ.2 వేలు ఇచ్చే దీనస్థితికి వచ్చారు
- నైతికంగా విజయం మాదే.. ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమవుతోంది
- టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి వ్యాఖ్యలు

**పులివెందుల, మహానాడు:**
దొంగ ఓట్లు వేయించడం, ఏజెంట్లను బెదిరించడం చేసి అవ మానిస్తే సహించేది లేదని, చావడానికైనా చంపడానికైనా సిద్ధమని పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి వ్యాఖ్యలు చేశారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ ఈ రోజు పులివెందులలో ఓటుకు రూ.2000 పంచే దీన స్థితికి వచ్చారు. ప్రజల్లో వ్యతిరేకత ఉందని, వాళ్ల ఓటమిని అంగీకరించినట్లే కదా అని ప్రశ్నించారు. డబ్బులు ఇవ్వలేదని ఎక్కడ్కెనా ప్రమాణం చేసి చెప్పమనండి. మీ కుటుం బానికి మంచి జరిగితే నాకు ఓటు వేయండని జగన్ అంటున్నారు.. నేను కూడా సూటిగా ప్రశ్నిస్తు న్నాను. మంచి జరగడమంటే కరెంట్ బిల్లు పెరగడమా? రైతులకు ఇన్సూరెన్స్, డ్రిప్ పరికరాలు పంపిణీ చేయకపోవ డమా? దాదాపు 1400 మంది జగన్ రెడ్డి మందుతాగి చనిపోవడం నువ్వు చేసిన మంచా? నాసిరకం మద్యం అధిక రేట్లకు అమ్మడమా? ఒక్క ఇండస్ట్రీ తేకుండా ఇక్కడ నిరు ద్యోగులను ఇబ్బంది పెట్టడమా? అని ప్రశ్నించారు.



**చిన్న అవమానం జరిగినా సహించం**

దొంగ ఓట్లు వేయడం, బూత్ క్యాప్చర్ చేయడం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మా ఏజెంట్లకు ఏ చిన్న అవమానం జరిగినా ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. అలా కాదంటే నేను కూడా ఫ్యాక్షన్ కుటుంబమే. చావడానికైనా చంపడానికైనా సిద్ధం. దొంగ ఓట్లను వేస్తే పోలీసులకు పట్టిస్తాం. దీంతో జీవితంలో అన్నీ కోల్పోతారు. ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓట్లను వేసుకోనివ్వండి. ప్రతిసారి జగన్ ఇది పేదవాడికి, పెత్తందారుకు పోటీ అంటున్నారు. అదే కరెక్ట్ అయితే పేదవాడిని నేను..రూ.750 కోట్లు చూపించుకున్న వ్యక్తి పెత్తందారి. అందుకే పులివెందుల నియోజకవర్గం ప్రజలను కోరు తున్నా పేదవాడిని అయిన తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నా. ఇన్నాళ్లు వైఎస్ కుటుంబానికి ఛాన్స్ ఇచ్చారు. ఈసారి నాకు ఒక్క అవకాశం ఇస్తే ఏమి అభివృద్ధి చేస్తానో చూడండి. దయచేసి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# దర్శి ప్రాంత అభివృద్ధే లక్ష్యం

- ఆడబిడ్డగా ఆదరించండి..సేవ చేస్తా
- టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**
దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి శనివారంతో ఎన్నికల ప్రచారం ముగిసింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో కష్టాలను ఎన్నికల ప్రచారంలో చూశాను.

తాళ్లూరు ప్రాంతంలో పాడి పరిశ్రమను ఆదుకుంటా.. రామగుండం రిజర్వా యర్‌ను పూర్తి చేయించేలా కృషిచేస్తానని తెలిపారు. దర్శి ప్రాంతంలో తాగునీటి అవసరాలు తీరుస్తా. బెంగుళూరు, హైదరాబాదు ప్రాంతాలకు యువత వెళ్లకుండా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్‌ను పూర్తి చేయించి పార్కులను సుందరీకరణ చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



వెలుగొండ ప్రాజెక్టు నీటిని రప్పించి సాగర్ కుడికాలువ చివరి భూములకు అందేలా కాలువల మరమ్మతుల చేయిస్తామని హామీ ఇచ్చారు. దర్శి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శాయ శక్తులా కృషిచేస్తానని తెలిపారు. దొనకొండలో వలసలు నివారించి పారిశ్రామిక అభివృద్ధికి కృషిచేసి ఉపాధి అవకాశాలను కల్పిస్తాం. కురిచేడు, ముండ్లమూరు మండలాల్లో తాగునీటి కష్టాలు, రోడ్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపా యాల కల్పనకు తన వంతుగా కృషిచేస్తానని తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు

www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 12, మే 2024

## సుజనాను గెలిపిస్తాం
**- రెల్లి సంఘం నేత ప్రసాద్**



**విజయవాడ, మహానాడు:** పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)నీ భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని రెల్లి హక్కుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఎర్రంశెట్టి ప్రసాద్ అన్నారు. భవానీ పురం బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నా ఎస్సీ నా ఎస్టీ నా బీసీ నా మైనార్టీ అని అధికారం లోకి వచ్చిన జగన్ అవే వర్గాలకు చెందిన 27పథకాలను రద్దు చేసారని అన్నారు. ఆ వర్గాల ప్రజలను నిర్లక్ష్యం చేసారని ఆరోపించారు. జగన్ పై ప్రజల్లో నమ్మకం పోయిందని ఏపిలో కూటమి విజయం సాధించడం ఖాయమని అన్నారు. పశ్చిమంలో సుజనా చౌదరిని మెజార్టీ తో గెలిపించాలని రెల్లి సామాజిక వర్గానికి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# జగన్మోహన్ రెడ్డి ఒక జీవచ్ఛవం

- **అందరికీ కుటుంబ సభ్యులు ఉన్నారు... నీ వెనుక ఎవరున్నారు జగన్?**
- **సొంత చెల్లెళ్లు, పినతండ్రి భార్య... అందరూ నిన్ను ఓడించమనిచెప్పే వాళ్లే**
- **గత ఎన్నికల్లో నీ వెంటే ఉన్న తల్లి, చెల్లి ఇప్పుడు ఎక్కడ జగన్?**
- **చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన భూ రక్ష చీకటి చట్టం జీవో ప్రతులను ప్రతి ఒక్కరూ తగలబెట్టి, ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పంచుకోవాల**
- **నర్సాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘు రామ కృష్ణంరాజు**

**నర్సాపురం,మహానాడు:**
మనిషిగా చచ్చిపోయి జగన్మోహన్ రెడ్డి జీవచ్ఛవంగా మిగిలారని, ఓడిపోయిన తర్వాత అయినా మనిషిగా బ్రతకడానికి ప్రయత్నించాలని నరసాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణం రాజు సూచించారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తక్కువ సమయం ఉండడంతో తన తరపున భార్య , కుమారుడు, కుమార్తె ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతి ఓటర్ ను కలుసుకొని, ఓట్లను అభ్యర్థించారని గుర్తు చేశారు.

జగన్మోహన్ రెడ్డి తరఫున ప్రజలను ఓట్లు అడగడానికి ఎవరున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ఏమి పోగొట్టుకున్నారో తెలుసుకోవాలన్నారు. డబ్బులు ఇచ్చి ఎన్ని ఓట్లు కొనుక్కుంటావని ప్రశ్నించిన ఆయన, మనిషిగా ఓడిపోయావని, నీ తరపున ఓట్లు అడగడానికి నీ వారంటూ ఎవరూ లేరన్నారు. నిన్ను ఓడించమని నీ సొంత చెల్లెలు, నీ పిన తండ్రి భార్యనే ప్రజలను కోరుతున్నారు. ఐ పిటీ యూ జగన్ మనిషిగా నువ్వు చచ్చిపోయావు... ఇప్పటికైనా మారగలిగితే మారు అని రఘురామకృష్ణం రాజు సలహా ఇచ్చారు .

శనివారం రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామ కృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జైల్లో ఉన్నప్పుడు నన్ను పాదయాత్ర చేయమని జగన్మోహన్ రెడ్డి అడగలేదా అంటూ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు, ఆయన సొంత చెల్లెలు షర్మిలా రెడ్డి ప్రశ్నించారని గుర్తు చేశారు. అలాగే 2019 ఎన్నికల్లోను పార్టీ తరఫున ప్రచారం నిర్వహించాలని కోరి, ఇప్పుడు రాజకీయాలలోకి రావద్దని అనడం ఎంతవరకు సమంజసమని నిలదీసిందని పేర్కొన్నారు.

గతంలో జగన్మోహన్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేసినప్పుడు తల్లి, చెల్లి రోడెక్కి కన్నీరు కార్చారన్నారు. ఇప్పుడు వారు ఎక్కడ అని, రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పడం కంటే ముందు నీ సొంత చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని రఘురామ కృష్ణంరాజు డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు నీ విధ్వంసం అర్థమైంది. ప్రజలు నారా చంద్రబాబు నాయుడుని నాయకుడిగా ఎన్నుకోబోతున్నారు. ఓడిపోయిన తర్వాత అయినా మనిషిగా బ్రతకడానికి ప్రయత్నించు. నీ తండ్రి స్నేహితుడిగా, ఒకప్పుడు నిన్ను ప్రేమించిన దౌర్భాగ్యుడిగా చెబుతున్నానని రఘురామకృష్ణం రాజు అన్నారు.

### కలెక్టర్, తహసిల్దార్ ఆఫీస్ తనఖా పెట్టినట్లుగానే మన ఆస్తులను తాకట్టు పెడతాడు

విశాఖపట్నంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని, తహసిల్దార్ ఆఫీసును తాకట్టు పెట్టినట్లుగానే భూ రక్షా చట్టం ద్వారా ఒరిజినల్ పత్రాలను తన వద్ద పెట్టుకుని మన ఆస్తులను కూడా అప్పు కోసం జగన్మోహన్ రెడ్డి తాకట్టు పెడతారని రఘురామకృష్ణం రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, కూటమి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన ఈ రాజ పత్రాన్ని ప్రజలంతా దహనం చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి జారీ చేసిన జీవో ప్రతుల తో పాటు, మన ఆస్తి పత్రం జిరాక్స్ కాపీని జత చేసి తగలబెట్టాలన్న ఆయన, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భూ రక్ష పథకం కింద ఇచ్చే జిరాక్స్ కాపీ మనం దగ్ధం చేసిన ప్రతులతో సమానమని తెలియజేయాలని కోరారు.

భూ రక్షా చట్టం పథకం ఎంతో గొప్పదని చెప్పడానికి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ వంటి వారు కూడా పిచ్చి పిచ్చి మాటలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒరిజినల్ ఆస్తి పత్రాలు జగన్మోహన్ రెడ్డి దగ్గర పెట్టుకొని, జిరాక్స్ పత్రాలను మనకు ఇస్తామంటే ప్రజలు ఎవరు ఈ చట్టం గొప్పదని విశ్వసించడానికి సిద్ధంగా లేరన్నారు. ఏదైనా భూమి డిస్ప్యూట్లో ఉంటే ఆ భూ సమస్య పరిష్కరించుకోవడానికి కింది కోర్టులను ఆశ్రయించడానికి వీలులేదని, కేవలం హైకోర్టును మాత్రమే ఆశ్రయించాలని జీవోలో పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

45 పేజీల ఈ జీవోలో ప్రతి పేరా జగన్ మోహన్ రెడ్డి కుట్ర పూరిత మనస్తత్వానికి అద్దం పడుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి వస్తే నీ ఇల్లు ఎవరికో తాకట్టు పెడతారని, మన ఆస్తులకు గ్యారెంటీ లేదని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రాక్షసి చట్టం నుంచి ప్రజలను బయటపడేయాల్సిన బాధ్యత మన అందరి పై ఉన్నదన్నారు.

నాలుగు గంటల తర్వాత ఈ రాక్షసి చట్టం జీవో ప్రతులను నేను కూడా దహనం చేసి ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఐదు గంటల లోపే ప్రతి ఒక్కరూ తాము దహనం చేసిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని కోరారు. ఐదు గంటల తర్వాత ఎన్నికల నిబంధనల ప్రకారం ఎవరు కూడా రాజకీయపరమైన అంశాలను పోస్ట్ చేయడానికి వీలు లేదని



గుర్తు చేశారు.

### ఒరిజినల్ ఆస్తి పత్రాలు కావాలంటే కూటమికి ఓటు వేయాలి

ఒరిజినల్ ఆస్తి పత్రాలు కావాలంటే ప్రజలంతా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని, డూప్లికేట్ ఆస్తి పత్రాలు కావాలనుకునేవారు డూప్లికేట్ నాయకుడైన జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయవచ్చునని రఘురామ కృష్ణంరాజు అన్నారు. కూటమికి ఓటు వేసి అత్యధిక స్థానాలలో గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా 175 స్థానాలకు 175 స్థానాలని నేను చెప్పను. కుక్కలు చింపిన విస్తరిలా చేసిన రాష్ట్రాన్ని మళ్లీ పునర్ నిర్మించుకోవడానికి కూటమిని అత్యధిక స్థానాలలో గెలిపించాలన్నారు. గతంలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి చేసిన తప్పుకు ఇప్పుడు ఎంతోమంది పశ్చాత్తాప పడుతున్నారన్నారు .

ఎన్నికల రోజు ఎప్పుడు వస్తుందని వారు ఎదురుచూస్తున్నారు. పోలింగ్ రోజు క్యూ లైన్ లో నిలబడి ఈసారి జగన్మోహన్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని నిర్ణయించుకున్నారన్నారు. తప్పు చేసిన వారు గంగా నదిలో స్నానం ఆచరిస్తే పాపం పోయినట్టుగా, గత ఎన్నికల్లో చేసిన తప్పుకు ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి ప్రజలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని భావిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 144 అసెంబ్లీ స్థానాలలో సైకిల్ గుర్తు పోటీ చేస్తుందని, 21 స్థానాలలో గాజు గ్లాసు, పది స్థానాలలో కమలం గుర్తు ఉంటుందని, పార్లమెంట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని రఘురామ కృష్ణంరాజు కోరారు.

### రాక్షస చట్టాన్ని తీసుకువచ్చిన జగన్మోహన్ రెడ్డి

జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే రాక్షస చట్టం ప్రతులను దహనం చేయాలని తెలుగుదేశం పార్టీ అధినేత, కూటమి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు. ఈ చట్టం ప్రకారం మీ ఆస్తికి మీరు యజమానులు కాదు. ఒరిజినల్ టైటిల్ డీడ్స్ యజమానుల వద్ద ఉండడం సహజం. కానీ ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ టైటిల్ డిడ్స్ ప్రభుత్వం వద్ద ఉంటాయన్నారు.

ఉదాహరణకు ఒక బ్యాంకు వద్దకు వెళ్లి రుణాన్ని కోరితే ఆస్తి తాలూకా ఒరిజినల్ టైటిల్ డీడ్ సమర్పిస్తే రుణాన్ని ఇస్తారన్నారు. అదే బ్యాంకర్ వద్ద టైటిల్ డీడ్ జిరాక్స్ కాపీని ఇస్తామంటే రుణాన్ని ఇస్తారా అని ప్రశ్నించారు. ఏపీ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం ప్రజల ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ టైటిల్ డాక్యుమెంట్స్ జగన్మోహన్ రెడ్డి వద్ద పెట్టుకుని, మనకు జిరాక్స్ కాపీ ఇస్తాడట... ప్రజల్ని ఏమైనా పిచ్చివారని అనుకుంటున్నాడా జగన్మోహన్ రెడ్డి అంటూ నిలదీశారు. ప్రజల ఆస్తుల ఒరిజినల్ పత్రాలు తన వద్ద పెట్టుకొని, ఎందుకు పనికిరాని జిరాక్స్ కాపీని ఇస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

విశాఖపట్నంలోని ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టిన జగన్మోహన్ రెడ్డి, అదే విశాఖపట్నంను రాష్ట్ర రాజధానిగా చేస్తానని చెబుతారని ఎద్దేవా చేశారు. విశాఖలో అద్భుతమైన రాజధాని నిర్మిస్తానని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి, తాను నివసించడానికి మాత్రం 500 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పెట్టి రుషికొండకు గుండు కొట్టి రాజ ప్రసాదం వంటి భవనం నిర్మించుకున్నారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. విశాఖపట్నంలోని కలెక్టరేట్ కార్యాలయం, తహసిల్దార్ ఆఫీస్, ఉద్యానవనాలను ఎందుకు తాకట్టు పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు.

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి రెండు నిమిషాల షార్ట్ ఫిలిం ఒకటి వచ్చిందని, అందులో ఒక కుటుంబం ఇంటికి తాళాలు వేసి తిరుపతికి వెళ్లి వచ్చేలోపే వైకాపా కండువా కప్పుకున్న ఒక వ్యక్తి ఇంట్లో నుంచిబయటకు వస్తారన్నారు. ఎవరు మీరు అని ఇంటి యజమాని ప్రశ్నించగా... జగన్మోహన్ రెడ్డి ఈ ఇల్లు మాకు ఇచ్చారని సమాధానం చెబుతాడు. ఈ ఇల్లు నాదని కావాలంటే పొరుగింటి వారిని అడిగి పిస్తానని చెప్పి, పక్కింట్లోకి వెళ్ళగా ఆ ఇంట్లో నుంచి కూడా వైకాపా కండువాలు కప్పుకున్న వ్యక్తులే బయటకు వస్తారన్నారు. ఇలా ఏపీ టైటిలింగ్ యాక్ట్ వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని రఘురామకృష్ణం రాజు ఆందోళన వ్యక్తం చేశారు.

### చంద్రబాబు అధికారంలోకి రాగానే ఏపీ టైటిలింగ్ యాక్ట్ రద్దు

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకు వచ్చిన రాక్షస చట్టమైన ఏపీ టైటిలింగ్ యాక్ట్ ను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తుందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు అన్ని గ్రామాలలో ఈ చెత్త పిచ్చి జీవో ప్రతులకు, మన ఆస్తి పత్రం జిరాక్స్ కాపీని జత చేస్తూ దగ్ధం చేయాలని కోరారు.

ఏపీ టైటిలింగ్ యాక్ట్ కు వైకాపా నాయకులు కొత్త కలర్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని రఘురామ కృష్ణంరాజు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెబితేనే, ఏపీ టైటిలింగ్ యాక్ట్ అమలు చేస్తున్నామని చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చెబితే బిజెపి పాలిత 18 రాష్ట్రాలు ఎందుకు అమలు చేయడం లేదని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఏమైనా ప్రజల ఒరిజినల్ ఆస్తి పత్రాలను తన వద్ద పెట్టుకొని, జిరాక్స్ కాపీలను ఇవ్వమని చెప్పిందా అంటూ నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం చెప్పింది ఏమిటి?, జగన్మోహన్ రెడ్డి చేసిందేమిటని రఘురామ కృష్ణంరాజు సూటిగా ప్రశ్నించారు.

### ఉండి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఏపీ టైటిలింగ్ యాక్ట్ ప్రతులు దగ్ధం

ఉండి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 74 గ్రామాలలో ఏపీ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను దగ్ధం చేయనున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారని, శాశ్వతంగా ఈ రాక్షస చట్టాన్ని రద్దు చేస్తారని తెలిపారు. మన తాతలు తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములను, ఆస్తులను మనం మన పిల్లలకు ఇవ్వాలనుకుంటున్న వాటిపై ప్రజలకే పూర్తి హక్కు కల్పించే విధంగా జీవో తీసుకువస్తారన్నారు.

### చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అత్యధిక స్థానాలలో కూటమిని గెలిపించాలి

చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా కూటమిని అత్యధిక స్థానాలలో గెలిపించి, నాయకులకు రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యతలను అప్పగించాలని ప్రజలను రఘురామకృష్ణం రాజు కోరారు. 75 ఏళ్ల లేత వయసులోనూ చంద్రబాబు నాయుడు ఎండనకా వాననకా ఎవరికోసం కష్టపడుతున్నారని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేసిన రాష్ట్రాన్ని, పునర్ నిర్మించడానికి శ్రమిస్తున్నారని తెలిపారు. సమకాలీన రాజకీయాలలో చంద్రబాబు నాయుడు మాదిరిగా కష్టించి పని చేసే నాయకుడు లేరని అన్నారు.

అటువంటి నాయకుడు రాష్ట్రానికి చాలా అవసరమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుని ఉన్నతంగా గౌరవించాలంటే చరిత్రలో గతంలో ఎవరు గెలవనన్ని స్థానాలలో గెలిపించి, ఈ రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యతలను అప్పగించాలని సూచించారు. రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి ప్రజలంతా ఆయనకు సహాయకులుగా ఉండాలన్న రఘురామ కృష్ణంరాజు, అమరావతి మహానగరాన్ని, పోలవరం ప్రాజెక్టులను ఏకకాలంలో యుద్ధ ప్రాతిపదికన చేపడుతూనే రాష్ట్రానికి పరిశ్రమలను ఆహ్వానించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకటి తరువాత మరొకటి చేస్తామంటే ఇప్పుడు కుదరదని, అన్ని ఏకకాలంలోనే చేయాల్సిన అవసరం ఉందన్నారు.

అది ఏ ఒక్కరి వల్ల సాధ్యమయ్యే పని కాదని, చంద్రబాబు నాయుడు వంటి దూర దృష్టి కలిగిన నాయకుడికి మనమంతా సహకారం అందిస్తేనే సాధ్యమవుతుందని చెప్పారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన కోసం గతంలో చంద్రబాబు నాయుడు చేసిన కృషిపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన సైన్యాధిపతులుగా పనిచేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టిపై నాకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. చంద్రబాబు నాయుడు కంటే 14 ఏళ్ల చిన్నవాడినైన నేను ఆయన కష్టాన్ని చూసిన తర్వాత బాధ్యతగా కష్టపడాలనే విధానాన్ని నేర్చుకున్నానని తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండికి రావడానికి చంద్రబాబు నాయుడుకు 25 నిమిషాలు ఆలస్యం అయినప్పటికీ, 40 నిమిషాల పాటు సమయాన్ని కేటాయించారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల సమస్యలను నేను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళినప్పుడు ఓపికగా విన్నారు. అన్నీ విన్న తర్వాత రఘురామ కృష్ణంరాజు చెప్పిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఉండి నుంచి ఏలూరు, గన్నవరం సభలకు తీవ్రమైన ఎండలోనే వెళ్లారు.

వాతావరణ పరిస్థితుల మార్పుల కారణంగా విపరీతమైన వానలోనూ గొడుగు పట్టుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అక్కడి నుంచి ఇంకో జిల్లాకు చంద్రబాబు నాయుడు బయలుదేరి వెళ్లారని, ఆయన పట్టుదల చూస్తే వయసు అనేది కేవలం ఒక అంకె మాత్రమేనని స్పష్టమవుతుందన్నారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదనడానికి నిలువెత్తు నిదర్శనం, ప్రత్యక్ష నిదర్శనం చంద్రబాబు నాయుడే నని పేర్కొన్నారు.

### పవన్ కళ్యాణ్ త్యాగం అసామాన్యం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్యాగం అసమాన్యమైనదని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఈ రాక్షసుడ్ని తుద ముట్టించాలంటే కూటమి ఏర్పాటు తధ్యమని భావించి, తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుని, బిజెపిని కూటమిలోకి తీసుకురావడానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమైనదని అన్నారు. గత రెండేళ్లుగా నేను కూడా తెలుగుదేశం, జనసేన, బిజెపి కలిసి పోటీ చేయాలని, దానికి తగ్గట్టుగానే ప్రయత్నాన్ని చేశానన్నారు. జగన్మోహన్ రెడ్డి పంచన ఉన్న కొంతమంది పవన్ కళ్యాణ్ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఆయన్నికొందరి వాడిగా చూపెట్టే ప్రయత్నాన్ని చేశారు. అయితే పవన్ కళ్యాణ్ ను అన్ని సామాజిక వర్గాలకు చెందినవారు అక్కున చేర్చుకుంటున్నారని తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి వంటి రాక్షసుడుని అంతమొందించాలంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల మాదిరిగా ఈ మూడు పార్టీలు కలవాల్సిన అవసరం ఉందని రచ్చబండ కార్యక్రమంలో ఎప్పటినుంచో చెబుతూనే వస్తున్నానని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు. జైల్లో పెట్టి జగన్మోహన్ రెడ్డి నన్ను చంపాలనుకున్నాడు. చంద్రబాబు నాయుడు కృషి, వెంకటేశ్వర స్వామి దయతో బ్రతికి బయటపడ్డాను. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చం నాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర లను ఒక కారణంగా జైల్లో పెట్టి వేధించారు. వారు వీరు కాదని అన్యాయంగా నారా చంద్రబాబు నాయుడుని సైతం జైల్లో పెట్టారు.

ఒక టెర్రరిస్టు ఖైదీని ట్రీట్ చేసినట్లుగా ఆయన్ని ట్రీట్ చేశారని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో స్వయంగా చంద్రబాబు నాయుడు చెప్పారని గుర్తు చేశారు. టేబుల్, కుర్చీ, మంచం అనేదీ కూడా లేకుండా చేసి నేలపై పడుకోబెట్టరని పేర్కొన్నారన్నారు. వెస్ట్రన్ కమోడ్ ఉంటే తొలగించి ఇండియన్ కమోడ్ ఏర్పాటుచేసి వేధించాలనుకోవడం జగన్మోహన్ రెడ్డి పైశాచికత్వానికి పరాకాష్ట అని రఘురామకృష్ణం రాజు విమర్శించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలు అందించిన ఒక మహా నాయకుడిని ట్రీట్ చేసే విధానం ఇదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇలా వ్యవహరించిన వాడిని మనిషి అనాలా మృగమని అనాలా, జగన్మోహన్ రెడ్డి అని అనాలా అంటూ ప్రశ్నించారు. అటువంటి వ్యక్తిని సమిష్టిగా ఎదుర్కొని ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదిలించాలనే ఒకే ఒక సంకల్పంతో స్వలాభాన్ని, రాజకీయ ఆపేక్షను పక్కన పెట్టి చంద్రబాబు నాయుడుతో పొత్తు పెట్టుకుని, కేంద్రం అవసరాన్ని గుర్తించి బిజెపిని కూటమిలోకి తీసుకువచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ దేనిని చెప్పారు. కూటమితో పొత్తు కుదుర్చుకోవడంలో బిజెపిపై కొన్ని అపోహలు ఉన్నప్పటికీ, వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ పవన్ కళ్యాణ్ విజయవంతంగా కూటమి ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కూటమి ఏర్పాటులో అద్భుతమైన కేటలిస్టుగా పవన్ కళ్యాణ్ పనిచేశారని కొనియాడారు.

### సిద్ధం సిద్ధం అంటూ... పారిపోవడానికి సిద్ధమైన జగన్మోహన్ రెడ్డి

సిద్ధం సిద్ధం అంటూ పారిపోవడానికి జగన్మోహన్ రెడ్డి సిద్ధమయ్యారని ఆయన సోదరి షర్మిల పేర్కొన్నారని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు. ఎన్నికల అనంతరం విదేశాలకు వెళ్లి జూన్ ఒకటవ తేదీన తిరిగి వస్తానని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి, మళ్లీ దేశానికి తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు.

### బ్యాలెట్ నెంబర్ ఒకటిలో సైకిల్ గుర్తు, నా ఫోటో ఉంటుంది

ఉండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ప్రజలంతా 13వ తేదీన తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రఘురామకృష్ణం రాజు కోరారు. అసెంబ్లీ బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ ఒకటి పై సైకిల్ గుర్తు, నా ఫోటో ఉంటుందని... నాకు ఓటు వేస్తే చంద్రబాబు నాయుడు కు ఓటు వేసినట్లుగానేనని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని, కూటమి నాయకత్వాన్ని బలపరచడానికి సైకిల్ గుర్తుతోపాటు, కూటమి అభ్యర్థులు ఎక్కడ ఎవరు పోటీ చేస్తుంటే వారి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144